మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

సంగారెడ్డి టౌన్, అక్టోబరు 5, ప్రభాతవార్త: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రికెట్ అండర్ 17 విభాగంలో ఉమ్మడి మెదక్ జిల్లా క్రికెట్ జట్టుకు ఎంఎస్ క్రికెట్ అకాడమీ విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. బుధవారం సిద్దిపేటలో నిర్వహించిన ఎంపిక పోటీల్లో అకాడమీలో శిక్షణ అందుకున్న పట్లోళ్ల రిత్విక్‌రెడ్డి, నవీన్, సఫాన్, ఫష్ట స్టాండ్ బైగా సయ్యద్ ముదాసిర్‌లు ఎంపికయ్యారు. త్వరలో రాష్ట్ర స్థాయిలో జరిగే క్రికె ట్ పోటీల్లో ఎంపికైన విద్యార్థులు పోటీలో తలపడతారని అకాడమి నిర్వా హకులు శ్రీనాథ్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, శిక్షకులు చంద్రమౌళి, ఇనాములు, రెహమాన్‌లు తెలిపారు. ఎం పికైన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన ఎంఎస్ అకాడమీ విద్యార్థులు

బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే

సంగారెడ్డి టౌన్, అక్టోబరు 5, ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో గురువారం మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పోరేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చింత ప్రభాకర్ బతుకమ్మ చీరలను పంపిణి చేశారు. పట్టణం లోని 4వ వార్డులో ఏర్పాటు చేసిన చీరల పంపిణి కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ బొంగుల విజయలక్ష్మి రవితో కలసి చింత ప్రభాకర్ చీరలను పంపిణి చేస్తూ మహిళ లకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సి పల్ కమీషనర్ సునీత, మాజీ సిడిసి చైర్మన్ విజేందర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ బొంగుల రవి, పట్టణ అధ్యక్షులు త్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, మహిళలు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్

లెక్కలు తేల్చని అధిష్టానాలు..
ఆందోళనలో ఆశావాహులు !?

కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్‌నాయకులు

తెలంగాణ రాష్ట్రంలో ప్రకటించిన బిఆర్ఎస్ ఆందోళనలో కాంగ్రెస్, బిజెపి ఆశావాహులు

హుస్నాబాద్,అక్టోబరు5,ప్రభాతవార్త : తెలంగాణ ప్రాంతం లోని హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎన్నికలలో పోటీకి సిద్దమైన అభ్యర్థులు తమ భవితను తేల్చుకోవడానికి ఓటర్ల ను ప్రసన్నం చేసుకునేందుకు రాష్ట్రంలోని హుస్నాబాద్ నియోజకవర్గంలో అధికారపార్టీ అయిన బిఆర్ఎస్ అభ్యర్థి తన ప్రచారంలో ముందుకు అడుగువేసి ప్రభుత్వం చేపట్టి న ప్రభుత్వ సంక్షేమపథకాలు,అభివృద్ధి పథకాలను ప్రజల కు వివరిస్తుండగా ప్రత్యర్థి పార్టీలయిన కాంగ్రెస్ పార్టీ మరో పక్క కేంద్రంలో అధికారంలో ఉన్న కమలం పార్టీ నేతలు తమకు అవకాశం దక్కుతతుందా లేదా అని ఆం దోళనలో కొట్టుమిట్టాడుతున్నారఈ నేపథ్యంలో రాష్ట్రం లోని అధికార బిఆర్ఎస్ పార్టీ తన అభ్యర్థులను ముం దుగానే ప్రకటించి ఓటర్లను కలుసుకునేందుకు మంచి అవ కాశం కల్పించిన దరిమిలా వవారు ప్రజల్లోకి దూసు కెళు తూ విపక్ష పార్టీల విధానాలపై ప్రజల ఎదుట తమ ప్రచా రాన్ని కొనసాగిస్తున్నారు. ఇదిలా ఉండగా ఇక కాంగ్రెస్ పార్టీలో తమ పార్టీకి చెందిన ఇరువురు అభ్యర్థులు టికెట్‌కోసం దరఖాస్తు చేసుకున్న పరిస్థితిలో సందట్లో సడే మియాలా వామపక్షాలు మేము సైతం అంటూ వారి సం కనెక్కేందుకు యత్నించడంతో కాంగ్రెస్ అభ్యర్థుల టికెట్ గొడవను తేల్చలేకపోయింది. పైగా ప్రస్తుతం వామ పక్షాలు కాంగ్రెస్‌తో పొత్తు విషయంలో ఎలాంటి ప్రకటన వెలువ డకపోవడంతో కాంగ్రెస్ పార్టీ అశావహుల అభ్యర్థుల మధ్య అంతర్గత పోరు కొంత తీవ్రస్థాయిలోనే ఉన్నట్లు అవగతమవుతోంది.కాంగ్రెస్ ఆశావహ అభ్యర్థుల్లో ఒకరైన కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు అయిన పొన్నం ప్రభాకర్‌గౌడ్ కాగా మరొక ఆశావహ అభ్యర్థి మాజీ హు స్నాబాద్ శాసనసభ్యులు అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డిలు టికెటేరే సులో తీవ్ర పోటీని సాగిస్తన్నారు. ఇందులో ఒకరు అగ్రవర్ణ అభ్యర్థి కాగా మరొకరు బలహీన వర్గానికి చెందిన గౌడ సామాజికవర్గానికి చెందిన వారు. దీంతో బిసి కార్డులో తనకు టికెట్ దక్కుతుందని పొన్నం ప్రభాకర్ ధీమాతో ప్రచారం చేసుకుపోతుండంతో ప్రవీ ణ్‌రెడ్డి వర్గం ప్రభాకర్ ప్రచారాన్ని అరికట్టేలా ఎత్తులకు పై ఎత్తులు వేస్తుండటం కాంగీ వర్గాల్లో ఆందోళన నెలకొంది. అదే పరిస్థితి కమలం పార్టీలోనూ నెలకొందని చెప్పొచ్చు. కమలం నార్టీ ఆశావహ అభ్యర్థులుగా సామాజిక సేవ కులుగా కీర్తించబడుతున్న కర్ణకంటి మంజులారెడ్డి ఒకరైతే మరొక సామాజిక సేవకు లు వృక్షప్రసాదదాత అయిన జన్న పురెడ్డి సురేం దర్‌రెడ్డి ప్రధానంగా టికెట్ రేసో ఉండగా మరో ఇద్దరు నేతలు బలహీనవర్గానికి చెందిన బొమ్మ శ్రీరాంచక్రవర్తి ఒకరు కాగా మరో ఆశావహ అభ్యర్థి కోమ టిరెడ్డి రాంగో పా ల్‌రెడ్డిలు టికెట్ రేస్‌లో ముందు న్నారు. ఇదిలా ఉండ గా కమలం పార్టీలో వీరే కాకుండా మరికొం దరు దరఖాస్తు చేసుకున్నారు కూడ. అటు కాంగ్రెస్ పార్టీ మరోపక్క కమ లం పార్టీ అయన బిజెపి తమ ఆశా వహ అభ్యర్థుల జా బితాలను ఇంతవరకు ప్రకటిం చకపోవడంతో ఈ రెండు పార్టీల ద్వితీయశ్రేణి నాయకత్వం ఆందోళనలో ఉంది. ఇప్ప టికైనా తమ పార్టీలు లెక్కలు తేల్చని పక్షంలో రాష్ట్ర అధి కార పార్టీ అయిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి ప్రజల్లో ఆందోళన చెదుతున్నారు.

హుస్నాబాద్‌లో బైక్‌ర్యాలీలో పాల్గొన్న బిజెపి నాయకులు

కొల్లూర్‌లో డబుల్ బెడ్‌రూం ఇండ్ల పట్టాలను అందచేస్తున్న ఎమ్మెల్యేలు

పేదల సొంతింటి కలను సాకారం చేసిన కేసిఆర్

కొల్లూర్‌లో 4వ విడత డబుల్ ఇండ్ల పంపిణీ
శేరిలింగంపల్లి, జూబ్లీహిల్స్ శాసన సభ్యులు

రామచంద్రాపురం, అక్టోబరు 5, ప్రభాతవార్త: పేదల సొంతింటి కలను సాకారం చేసిన ఘనత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకే దక్కిందని ప్రభుత్వ విప్, శేరిలింగంపల్లి, జూబ్లీహిల్స్ శాసన సభ్యులు అరికపూడి గాంధీ, మాగంటి గోపీ నాథ్‌లు అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూర్‌లో 4వ విడతగా 7241 డబుల్ బెడ్ రూం ఇండ్లను లబ్దిదారులకు పంపిణి చేశారు. పంపిణి కార్యక్ర మానికి హాజరైన శాసన సభ్యులు అరికెపూడి గాంధీ, మాగంటి గోపీనాథ్‌లు మాట్లా డుతూ పార్టీలకు అతీతంగా రాండమైజేషన్ పద్ధతిలో అర్హులైన పేదవారికి ఇండ్లను అందిస్తున్నామన్నారు. అర్హులు మిగిలిపోయి ఉంటే అధైర్యపడవ ద్దని, వారికి సైతం డబుల్ బెడ్‌రూం ఇండ్లను కేటాయిస్తామని భరో సా కల్పించారు. రాష్ట్రంలో అభివృ ద్ధి, సంక్షేమం రెండు కళ్లలా సిఎం కేసిఆర్ ముందుకు తీసుకుపోతు న్నారన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ వెంకటేష్, డిఆర్‌డిఓ శ్రీనివాస్‌రావు, ఆర్‌డిఓ రవీందర్‌రెడ్డి, తెల్లాపూర్ మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, కార్పోరేటర్లు, అధికారులు, నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన అందోలు గురుకుల పాఠశాల విద్యార్థినులు

రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్ రత్నరాజు, పాఠశాల ఉపాధ్యాయులు

జోగిపేట, అక్టోబర్ 05, ప్రభాతవార్త: రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు అందోలులోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినులు ఎంపిక య్యారని ప్రిన్సిపాల్ రత్నరాజు తెలిపారు. ఇటీవల నిర్వహించిన స్కూల్ ఫెడరేషన్ గేమ్స్‌లో వీరు చక్కటి ప్రతిభను కనబరిచి బంగారు, రజత పథకాలను సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఆయన తెలిపారు. ఇటీవల ఉమ్మడి జిల్లాస్థాయి తైక్వాండో పోటీల్లో గురుకులానికి చెందిన జె. అమృత, యు.నీరజ, పి.దీపిక, ఏ.మధుప్రియ, ఎన్.కీర్తన, జి. రవళి, బి.నిఖిత, బి.స్వాతిలు అండర్ 17 విభాగంలో బంగారు పథకాలు సాధించారని, అండర్ 14 విభాగంలో సి.హెచ్.శరణ్య, ఎన్. రజితలు వ్యక్తిగతంగా రజత పథకాలు గెలుచుకున్నారన్నారు. వీరంతా త్వరలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కాగా, బంగారు, రజత పథకాలు సాధించిన విద్యార్థినులను, వారికి తర్ఫీదునిచ్చిన కోచ్ వాసు, పిఇటి మౌ నికలను ప్రిన్సిపాల్ రత్నరాజు, వైస్ ప్రిన్సిపల్ అజ్మత్‌బేగం, స్వర్ణలత, సూపరిం డెంట్ గంగాధర్‌స్వామిలు అభినందించారు.

అంగడిలో సందడి చేసిన త్రిషదామోదర్

కూరగాయలు కొంటూ సమస్యలు తెలుసుకుంటున్న త్రిషదామోదర్

జోగిపేట, అక్టోబర్ 05, ప్రభాతవార్త: మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి చౌరస్తాలో అంగడిలో సిడబ్లుసి శాశ్వత సభ్యులు దామోదర్ రాజనర్సింహ కూతరు త్రిషదామోదర్ సందడి చేశారు. అక్కడ కూరగాయలు కొని వ్యాపారులతో ముచ్చటించారు. ఈ సం దర్భంగా పలువురు చిరు వ్యాపారులు తమ సమస్యలను ఆమెకు ఏకరువు పెట్టుకున్నారు. తమకు పింఛన్ రావటంలేదని, ఇండ్లు ఇవ్వలేదని, దళితబంధు తమకు ఇవ్వటంలేదని, మైనార్టీ రుణాలు ఇవ్వటంలేదంటూ ఆమె పలకరించిన చిరువ్యాపారుల్లో కొందరు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. అంగడిలో అందరినీ పలకరించుకుం టూ సమస్యలు తెలుసుకున్న ఆమె అక్కడే ఓ హోటల్‌లో అం దరితో కలిసి టీ తాగారు. ఎట్టి పరిస్థితుల్లో రాబోయేది ఇందిరమ్మ రాజ్యమేనని, టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అన్నీ అక్రమాలే జరుగుతన్నాయని, నిజమైనవారికి లబ్ది చేకూరటంలేదని ఆమె తెలి పారు. ఈ సందర్భంగా ఆమెవెంబడి అక్కాన్‌పల్లి పిఏసిఎస్ ఛైర్మెన్ నరెందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మధుసూధన్‌రెడ్డి, ధనుంజ య్‌రెడ్డి, వినయ్‌లతోపాటు పలువురు ఉన్నారు.

మండల మైనార్టీ పదవికి బాబర్‌పటేల్ రాజీనామా

పాపన్నపేట, అక్టోబరు 5, ప్రభాతవార్త: మండల మైనార్టీ పదవికి రాజీనామా చేస్తున్నానని, సామాన్య కార్యకర్తగా కొనసాగుతారని మిన్సూర్ బాబర్ పటేల్ పేర్కొన్నారు. గురువారం స్థానిక విలేఖ రులతో బాబర్‌పటేల్ మాట్లాడుతూ విలువ లేని చోట పదవులు అవసరం లేదని, అందుకు పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

సిద్దిపేట ప్రజలకు స్వచ్ఛమైన మాంసం

సమీకృత మార్కెట్ యార్డులో వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం : మంత్రి హరీష్‌రావు

సమీకృత మార్కెట్ యార్డులో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేస్తున్న మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : సిద్దిపేట ప్రజలకు స్వచ్ఛ మైన మాంసం అందించేలా..ఒక వైపు మాంస విక్రయదా రుల ఆరోగ్య పరక్షణ..కొనుగోలు దారులకు పరిశుభ్రమైన మాంసం అందేలా సమీకృత మార్కెట్ యార్డులో వినూత్న కార్యక్రమం చేపట్టడం జరిగిందని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని సమీకృత మార్కెట్ యార్డులో మేక, గొర్రెల కాళ్లు, తలకాయలు శుభ్రపరచే కాంప్లెక్స్‌తో పాటు రాష్ట్ర విత్తన ధృవీకరణ సంస్థ నూతన భవనం, గోదాను రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు గురువారం మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ విజితవేణుగోపాల్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లా డుతూ రాష్ట్రంలోనే మేక, గొర్రెల తల, కళ్లు శుభ్రపరిచే తొ లి మార్కెట్ సముదాయం సిద్దిపేటలోనే ఏర్పాటు చేసుకో వడం జరిగిందన్నారు. ఇప్పటికే మార్కెట్‌లో వెజ్, నాన్ వెజ్ ప్రత్యేక బ్లాక్‌ల ఏర్పాటు చేశామని మరో వైపు నాన్ వెజ్‌లో తల కాళ్లు, కూడా స్వచ్ఛతతో ప్రజలకు అందిం చడానికి తగు ఏర్పాట్లు చేశామన్నారు. సముదాయం ఏర్పా టుతో స్వచ్ఛమైన కాళ్ల, తల మాంసం అందుబాటులోకి వస్తుందనా న్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ గంప రామ చంద్రరావు, డైరెక్టర్లు దరిపల్లి శీను, సంతోష్, కనకయ్య, మార్కెట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ ప్రారంభం

దేశంలోనే అన్ని కులాలకు కమ్యూనిటీ హాల్స్ నిరి ర్మించి సిద్దిపేటలోనేనని మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు. సిద్దిపే ట అర్బన్ మండల పరిధిలోని పొన్నాలలో 3 ఎకరాల స్థలం రూ. 7.50 కోట్లతో నిర్మించిన ముదిరాజ్ ఏసీ కన్వె న్షన్ ఫంక్షన్ హాల్‌ను గురువారం అయన శాసన మండలి చైర్మన్ బండ ప్రకాష్, ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, జిల్లాపరిషత్ చైర్మన్ రోజాశర్మ, సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి, రాష్ట్ర మత్స్య ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. విప్లవాత్మకంగా గ్రామాలలో చెరువులను ముదిరాజ్ సొసైటీలకు సిఎం కెసిఆర్ కేటా యించారని తెలిపారు. ముదిరాజ్‌ల సంక్షేమానికి సిఎం కెసిఆర్ కృతనిశ్చయంతో పని చేస్తున్నారని తెలిపారు. శాసనమండలి చైర్మన్ బండా ప్రకాష్, పిట్టల రవి తదిత రులు మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కనకరాజు, ఎంపిపి వైస్ చైర్మన్ పాపయ్య, చిన్నకోదూరు మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు ఇట్టబోయిన శ్రీనివాస్, ముదిరాజ్ ప్రజాప్రతినిధులు, సంఘం నాయకు లు బాల్‌రంగం, బర్ల మల్లికార్జున్, మేడికాయల వెంక టేశం, మిద్దె రవి, ధర్మ తదితరులు పాల్గొన్నారు.

రుతు ప్రేమ కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలుస్తుంది

రుతుప్రేమ కార్యక్రమంతో సిద్దిపేట దేశానికే అదర్శంగా నిలుస్తుందని మంత్రి హరీష్‌రావు అన్నారు. జిద్దిపేట జిల్లా కేంద్రంలోని వివంచి అడిటోరియంలో గురువారం రుతు ప్రేమ యాప్‌ను ప్రారంభించి మాట్లాడారు. సంపూర్ణ స్వచ్ఛ అరోగ్య సిద్దిపేటనే లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.అనంతరం సెట్విలన్ అధ్వర్యంలో 200 మందికి ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చి ఉచి తంగా కుట్టు మిషన్లు అందించారు. ఐరన్ లోపంతో బాధపడుతున్న కౌమార బాలికలకు బలవర్ధకమైన ఆహార పదార్థాలు అందజేతలో భాగంగా ఐరన్ కంటెంట్ తక్కు వ ఉన్న 54 మంది విద్యార్థులకు 7శాతం కంటే తక్కువ ఐరెన్ కంటెంట్ ఉన్నవారికి పోషకాహార కిట్స్ ఉచి తంగా అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఎస్సీ గురుకుల పాఠ శాలల్లో చదివే పేద విద్యార్థులకు వంద మందికి ల్యాప్ ట్యాప్‌లు అందిస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో మ రో 900 మందికి అందిస్తామన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించిన అడిషనల్ డీసిపి మల్లారెడ్డి



కళాశాలలో విద్యార్థులో మాట్లాడుతున్న అడిషనల్ డీసిపి మల్లారెడ్డి

చేర్యాల, అక్టోబర్ 5, ప్రభాతవార్త : చేర్యాల పట్టణంలోని ప్రతిభ డిగ్రీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాలు,గుడ్ టచ్ బాడ్ టచ్ గురించి అడిషనల్ డీసిపి, శాంతి భద్రతలు, లా అండ్ ఆర్డర్ యస్. మాల్లారెడ్డి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కమ్యూ నిటీ పోలీసింగ్‌లో భాగంగా పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు అడిషనల్ డిసిపి శాంతిభత్రలు మల్లారెడ్డి తెలిపారు. బాల్యవివాహాలు చేయడం వల్ల కలిగే పరిణామాలు ఇవిటీజింగ్ సైర్ క్రైమ్స్, డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలు వాడటం వల్ల జరిగే పరిణామాల గూర్చి వివరిం చారు. అన్‌లైన్ మోసాలు, న్యూడ్ కాల్స్, వరకట్నం తదితర అంశాల గురించి తెలిపారు. అపరిచిత వ్యక్తులను నమ్మొద్దని, చదువునే వయసులో ప్రేమ పెళ్ళి అని ప్రలోభాలకు గురి కావద్దని, చదువుకుని మంచి స్థాయిలో స్థిరపడి తల్లితండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో చేర్యాల సిఐ సత్యనారాయణ, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ దుర్గ, కళాశాల ప్రిన్సిపల్ బర్రె అమరేందర్‌రెడ్డి,స్నేహిత మహిళా సపోర్ట్ కౌన్సిలర్ వసంత, స్వరూప,హుస్నాబాద్ డివిజన్‌షీ టీమ్ సైదయ్య, హెడ్ కానిస్టెబుల్, మహిళా కానిస్టేబుళ్ళు స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుళ్ళు మల్లేశం, శివకుమార్ కళాశాల డైరెక్టర్లు ఎన్ పాండురంగం,ఎం శ్రీశైలం,ఎస్ యాకుబ్‌రెడ్డి అధ్యాపకులు పాల్గొన్నారు.

23వ వార్డులో ఆడపడుచులకు బతుకమ్మ చీరల పంపిణీ

సిద్దిపేట రూరల్, అక్టోబర్ 5, ప్రభాతవార్త :

18 యేండ్లు నిండిన ప్రతి మహిళలకు బతుకమ్మ చీరను అందించడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మం జులరాజనర్సు, 23వ వార్డు కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్‌లు అన్నారు. సిద్దిపేట మున్సిపాలిటీలోని 23వ వార్డులో గురువారం మున్సిపల్ చైర్మన్ మంజులరాజనర్సు, కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్‌తో కలిసి మంత్రి హరీష్‌రావు అదేశాల మేరకు అడపడుచులకు బతుకమ్మ పండగ సందర్భంగా ప్రభుత్వం అందించే కానుక బతుకమ్మ చీరలను పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజలు ఎంతో ఘనంగా జరుపుకునే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం 18 యేండ్లు నిండిన ప్రతి మహిళకు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తుందన్నారు. కార్యక్రమంలో వార్డు నాయకులు సూర్యభాయ్, నాయకం కరుణాకర్, పబ్బోజి దయాకర్, వార్డు అఫీసర్ రవి, అరోపీ లావణ్య, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి

ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

మర్కుక్, అక్టోబర్ 5 (ప్రభాతవార్త): సిఎం కెసిఆర్ ప్రభుత్వం హయాంలోనే గ్రామాలు ప్రగతిపథంలో ముందుకు సాగుతూ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నాయని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని మర్కుక్, ఇప్పల గూడెం, అంగడికిష్టాపూర్, ఎర్రవల్లి, కర్కపట్ల గ్రామాలలో నూతన గ్రామపంచాయతీ భవనాలను, దామరకుంటలో మహిళా సమాఖ్య భవనాన్ని ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, డిసిసిబి డైరెక్టర్ అంజిరెడ్డి, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డిలతో కలిసి ప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందు తుందని, కెసిఆర్ ప్రభుత్వం హయాంలోనే అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నామని తెలిపారు. మండలంలోని నూతన గ్రామపంచాయతీలకు అలాగే పాత పంచాయతీలకు కూడా మోడల్‌గా లక్షల రూపాయలు వెచ్చించి భవనాలు నిర్మించి ప్రారంభించుకున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రజలకు అన్ని విధాలుగా సేవలు అందుబాటులో ఉండేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల కో-ఆర్డినేటర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ బాల్‌రాజు, ఎంపిటిసిలు నరేందర్, చైతన్యశంకర్‌రెడ్డి, ధనలక్ష్మి కృష్ణ, సర్పంచ్‌లు భాగ్య బిక్షపతి, భాస్కర్, నర్సింలు, గడ్డం ప్రసాద్, నాగరాజు, లక్ష్మి రాములుగౌడ్, మాధవి రాజిరెడ్డి, గాయత్రి బాల్‌నర్సయ్య, మంజుల శ్రీరాములు, మంజుల నర్సింలు, ఏఎంసి డైరెక్టర్‌లు రాందాస్‌గౌడ్, పత్తి బాబు, ఆత్మ డైరెక్టర్ సంతోష్‌రెడ్డి, సీనియర్ నాయకులు పిట్ల సత్యనా రాయణ, కో-ఆప్షన్ సభ్యులు సాహెర నరేష్, ఉపసర్పంచ్‌లు ఆంజనేయులు, కనకయ్య,

అంగడికిష్టాపూర్‌లో గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ప్రతాప్‌రెడ్డి

అప్సర్, పలు గ్రామాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, మహేష్, బిఆర్ఎస్ నాయకులు తుమ్మల కనకయ్య, సుధాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, వనం సంతోష్, అంజిరెడ్డి, కృష్ణ, పాములపర్తి కరుణాకర్, రాంరెడ్డి, నాగిరెడ్డి, మహేష్, బాలకృష్ణ, సుదర్శన్, ఎంపిడిఓ ప్రవీణ్, కార్యదర్శులు మౌన, రోజ, వికాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి

వర్గల్, అక్టోబర్ 5 (ప్రభాతవార్త): గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలని క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొ న్నారు. గురువారం వర్గల్ మండలకేంద్రంలో క్రీడాకారులకు క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక ఉల్లాసం, శరీర దారుఢ్యానికి దోహదపడతాయని అన్నారు. జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, ఎంపిపి లతా రమేష్‌గౌడ్, వైస్ ఎంపిపి కడపల బాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు జాలిగామ వెంకటేష్‌గౌడ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ఎల్కంటి సంతోష వెంకటేష్, బిసిసెల్ అధ్యక్షుడు మురళీగౌడ్, నెట్‌బాల్ జిల్లా అధ్యక్షుడు కొన్యాల బాల్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, యువకులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా

కీసరలోని మల్లన్న ఆలయం వద్ద సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్ చామకూర భద్రారెడ్డి

కీసర,అక్టోబరు5,ప్రభాతవార్తః

ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్ చామకూర భద్రారెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రమైన కీసరలోని మల్లన్న ఆలయానికి చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన,సీసీ రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీసర గ్రామంలో అన్ని ఆలయాలను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాయకపు మాధురి, ఉప సర్పంచ్ తటాకం లక్ష్మణశర్మ,వార్డు సభ్యులు శీలం లలిత, శమంత ఆంజనేయులు,బొట్టు రమేష్,మండల మీడియా అధ్యక్షులు గోరంటి ప్రవీణ్,మండల యూత్ అధ్యక్షులు తటాకం భానుశర్మ,గ్రామ కమిటీ అధ్యక్షులు చినింగణి బాలరాజు, ఉపాధ్యక్షులు సుమన్ బన్నీ,నాయకులు పరమేష్ యాదవ్, మహేష్,బొడుసు సాయియాదవ్,తుడుం శ్రీనివాస్, ఆరిఫ్, వెంకీ,మధు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి

కీసర,అక్టోబరు5,ప్రభాతవార్తః

సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కొకుట్ల చంద్రారెడ్డి అన్నారు.గురువారం మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో మున్సిపల్ సాదారణ నిధులతో శశాంక్ ఎన్‌క్లేవ్‌లో 4.2 లక్షలతో సీసీ రోడ్డు,భవానీ నగర్ కాలనీ,బాలాజీ నగర్ కాలనీలో 27.30 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సీసీ రోడ్డు పనులను నాణ్యతతో వేసి ప్రజల మన్ననలు పొందాలన్నారు.వేగంగా పనులు చేపట్టి త్వరగా ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్,కాలనీ వాసులు పాల్గొన్నారు.

కెసిఆర్ ప్రభుత్వంలో సంక్షేమాలకు పెద్దపీట

మామిళ్ల నారాయణ కాలనీలో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న 7వ వార్డు కౌన్సిలర్ గూడూరు నబిత ఆంజనేయులుగౌడ్

కీసర,అక్టోబరు5,ప్రభాతవార్తః

పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ దేశంలో ఆదర్శ సీఎంగా నిలుస్తున్నారని నాగారం మున్సిపల్ 7వ వార్డు కౌన్సిలర్ గూడూరు నబిత ఆంజనేయులుగౌడ్ అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని మామిళ్ల నారాయణ కాలనీలో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు అధికారంలో ఉన్న పాలకులు ఏనాడు ప్రజలకు ముఖ్యంగా మహిళల బాగోగులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.తెలంగాణ రాష్ట్రం వచ్చాక మన పండుగలకు ఎంతో ప్రాధాన్యతను సీఎం కేసీఆర్ ఇస్తున్నారని అన్నారు.బతుకమ్మ చీరల పంపిణీ వెనుక గొప్ప ఉద్దేశం ఉందని చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలన్న సదుద్దేశంతో సీఎం కేసీఆర్ బతుకమ్మ చీరల పంపిణీ చేయాలని సంకల్పించారని తెలిపారు.తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మకు మంచి గుర్తింపు వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొకుట్ల మమత క్రిష్ణారెడ్డి,కొమిరెల్లి అనాత సుధాకర్‌రెడ్డి,ఆర్‌పిలు రజిత,నవనీత,భాగ్యలక్ష్మి,పద్మ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

మృతుడి కుటుంబ సభ్యులకు చెక్కును అందజేస్తున్న మంత్రి

షాబాద్, అక్టోబర్ 5, ప్రభాతవార్త :

గత నెల 28న బైక్ అదుపుతప్పి అంతారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఈగ సురేందర్‌రెడ్డి మృతి చెందడంతో కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని, కుటుంబ సభ్యులకు రూ.10లక్షల చెక్కును గురువారం వికారాబాద్ పర్యటనలో మంత్రులు కేటీఆర్, పట్నం మహేందర్‌రెడ్డి, ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య, షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి పాల్గొని బాధిత కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు. ఈగ సురేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామన్నారు.

రాంపల్లిలోని రెడిమిక్స్ కంపెనీలు తొలగించాలి

-రెడిమిక్స్ కంపెనీ ముందట రాంపల్లి ప్రజల ధర్నా

- ప్రజల ప్రాణాలతో చెలగాటం

-రెడిమిక్స్‌ని తొలగించే వరకు ఊరుకునేది లేదు

కీసర,అక్టోబరు5,ప్రభాతవార్తః

ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్న కంపెనీలను వెంటనే తొలగించాలని రాంపల్లి నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి గ్రామంలోని 3వ వార్డు సాహితీ వసంత కాలనీ ప్రజలు గురువారం ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా రైతు సమన్వయ సమితి డైరెక్టర్ గండి అంజయ్యగౌడ్ మాట్లాడుతూ రెడిమిక్స్ కంపెనీల వల్ల చుట్టు ప్రక్కల కాలనీ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.కంపెనీ వెద జులుతున్న పొగ వల్ల ప్రజలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మున్సిపల్ కార్యాలయం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న రెడిమిక్స్ కంపెనీలపై చర్యలు తీసుకోవాలని గతంలో జిల్లా అదనపు కలెక్టర్‌కి,మున్సిపల్ కమీషనర్‌కి కూడా ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు.గత కొన్ని రోజుల నుండి రెడిమిక్స్ కంపెనీలతో సమీప ప్రజలు వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురి అవుతున్నాందున వెంటనే ఇక్కడి నుండి తొలగించాలని లేని యెడల కాలనీల ప్రజలతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ గోక కళావతి యాదగిరి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

రాంపల్లి రెడిమిక్ కంపెనీ ముందు ధర్నా చేస్తున్న మేడ్చల్ జిల్లా రైతు సమన్వయ సమితి డైరెక్టర్ గండి అంజయ్యగౌడ్

ఎంసిపల్లిలో ఎఫ్ఎస్సిఎస్ భవనం నిర్మాణానికి శంకుస్థాపన

-ప్రాధమిక ఆరోగ్యకేంద్రం నూతన భవనంకు ప్రారంభోత్సవం

-రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి

శామీర్‌పేట, అక్టోబరు 5,ప్రభాతవార్త

మూడుచింతలపల్లిలో రైతుసేవా సహకార సంఘం (శామీర్‌పేట) కార్యాలయ, షాపింగ్‌కాంప్లెక్స్ భవనం నిర్మాణంకు రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి శంకుస్థాపన చేశారు. గురువారం మూడుచింతలపల్లి మండల కేంద్రంలో ఆ సంఘం స్థలంలో నాబార్డు నిధులు సుమారు 98లక్షల రూపాయలతో శామీర్‌పేట సొసైటీ ఆధ్వర్యంలో మూడుచింతలపల్లిలో ప్రత్యేకంగ సంఘం సొసైటీ భవన నిర్మాణంకు మంత్రి భూమి పూజ చేశారు. అదే విధంగ మూడుచింతలపల్లిలో స్వర్గీయ కామిడి వీరారెడ్డి ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్యకేంద్రం నూతన భవనాన్ని మంత్రి మల్లారెడ్డి ప్రారంభించారు. నాగిశెట్టిపల్లి గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను ప్రారంభించారు. అదే విధంగ శామీర్‌పేట మండలంలోని అలియాబాద్‌లో శామీర్‌పేట సొసైటీ పరిధిలోని అలియాబాద్ బ్రాంచ్‌ను మంత్రి మల్లారెడ్డి పాల్గొని ప్రారంభించారు. డిసిఎంఎస్ వైస్‌చైర్మన్,శామీర్‌పేట సొసైటీ చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతుల సంక్షేమం కోసం సౌకర్యాలు కల్పించటానికి మంత్రి మల్లారెడ్డి పాల్గొని శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగ ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ రైతులకు అందుబాటులో కార్యాలయాలు, ఎరువులు,మందులు, అందుబాటులో ఉండటానికి మూడుచింతలపల్లిలో నాబార్డు నిధులు 98లక్షలతో నూతన భవనాన్ని నిర్మించుకోవటం జరుగుతుందన్నారు. రైతులకు రుణాలు, ఎరువులు,మందులు అందించాల్సిన అవసరం ఉందన్నారు. సొసైటీ ఆధ్వర్యంలో గోదాముల నిర్మాణాలు,బ్రాంచ్‌ల ఏర్పాటు జరగటం అభినందనీయమన్నారు. అలియాబాద్‌లో రైతులకు అందుబాటులో సొసైటీ బ్రాంచ్ ఏర్పాటు చేసుకుని ఎరువులు అందుబాటులో పెడుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. మూడు చింతలపల్లిలో ఆరోగ్యకేంద్రంకు పక్కా భవనాన్ని నిర్మించుకుని మెరుగైన ఆరోగ్యసేవలు అందించటానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అదే విధంగ ఎంసిపల్లిలో కళ్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కులను మంత్రి అందించటం జరిగింది. నియోజకవర్గంలో ఇప్పటి వరకు మూడు వేల మందికి గృహలక్ష్మి లబ్ధి కింద మంజూరు చేశామన్నారు. 1100మందికి దళితబంధు అందించామన్నారు. 500మందికి బిసి బంధు ఇచ్చామన్నారు. సుమారు 350కోట్ల రూపాయలతో సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరటం జరిగిందని మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు. డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు కూడ పంపిణీ జరుగుతుందని, స్థానికులకు 10శాతం ఇవ్వనున్నట్లు మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట సొసైటీ చైర్మర్,డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్. మధుకర్‌రెడ్డి, మండల జడ్పీటిసి ఎం.అనితాలాలయ్య, ఎంసిపల్లి ఎంపిపి వి. హరికమురళీగౌడ్, సొసైటీ మాజీ చైర్మన్ వంగ పెంటారెడ్డి, సర్పంచులు జి. కుమార్‌యాదవ్,జామ్ రవి, ఎంపిటిసి నాగరాజు, మండల రైతుబంధు సమితి అధ్యక్షులు కె.కృష్ణారెడ్డి, సొసైటీ వైస్‌చైర్మన్ ఎం.ఐలయ్యయాదవ్, పలువురు డైరక్టర్లు, సిఇఓ నర్సింలు, సర్పంచులు కృపాకర్‌రెడ్డి, విష్ణువర్దన్‌రెడ్డి, ఎస్.అంజనేయులు, ఎఎంసి వైస్‌చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, పార్టీల అధ్యక్షులు వి.సుదర్శన్, జి.మల్లేశ్‌గౌడ్, అనిల్‌రెడ్డి, జగదీశ్‌గౌడ్, పలువురు నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. ఆ తరువాత మండల బిఆర్ఎస్ నాయకులు ఎం.లాలయ్య పుట్టిన రోజు సందర్భంగ మంత్రి మల్లారెడ్డి సమక్షంలో కేక్‌ను కట్ చేసి మంత్రి, నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆలియాబాద్‌లో సొసైటీ బ్రాంచ్‌ను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న సొసైటీ చైర్మన్, జడ్పీటిసి,సర్పంచు,మండల రైతు అధ్యక్షులు, తదితరులు

అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే: మంత్రి మల్లారెడ్డి



పోచారం మున్సిపల్ రాజీవ్ గృహకల్ప కాలనీలో నిర్మించిన దుకాణ సముదాయాన్ని శిలాఫలకం ఆవిష్కరించి ప్రారంభిస్తున్న మంత్రి మల్లారెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 5, ప్రభాతవార్త:

అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గృహ కల్ప కాలనీలో గురువారం మంత్రి మల్లారెడ్డి పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, భూమిపూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని రాజీవ్ గృహకల్ప కాలనీలో దాదాపు 50 లక్షల నిధులతో నిర్మించిన దుకాణ సముదాయాన్ని ప్రారంభోత్సవం చేశారు. దాదాపు ఐదు లక్షల ఖర్చుతో నిర్మించనున్న భూగర్భడ్రైనేజి నిర్మాణ పనులకు మంత్రి కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు. పోచారం మున్సిపల్‌కు మంజూరైన బతుకమ్మ చీరలను మంత్రి రాజీవ్ గృహకల్ప కాలనీలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మున్సిపల్‌కు 3 వేల 330 బతుకమ్మ చీరలు మంజూరు కాగా, రాజీవ్ గృహకల్ప కాలనీవాసులకు 980 మందికి బతుకమ్మ చీరలు పంపిణీ చేసినట్లు తెలిపారు. అనంతరం న్యాక్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన మహిళలు 30 మందికి కుట్టు మిషన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బి. కొండల్ రెడ్డి, కమిషనర్ వేమన రెడ్డి, కౌన్సిలర్లు సింగిరెడ్డి సాయిరెడ్డి, బి. హీమ, మెట్టుబ బాల్‌రెడ్డి, బాలగోని వెంకటేశ్ గౌడ్, ఆకిటి శైలజ, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ. అక్రం అలీ, నాయకులు సామల బుచ్చిరెడ్డి, అబ్బవతి నర్సింహా, కేఎం. రెడ్డి, జితేందర్‌నాయక్, చక్రపాణి, గణేశ్, కొమ్ముల ప్రశాంత్, పద్మనాభం, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కలను నిజం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం

-రూ.10 వేలకోట్లతో లక్ష 2బిహెచ్‌కెఇళ్ల నిర్మాణం : తలసాని -సీపీఐ, సీపీఎం నిరసన..నాయకుల అరెస్ట్

ఘట్‌కేసర్, అక్టోబర్ 5, ప్రభాతవార్త: దేశంలోనే ఎక్కడ లేనివిధంగా అన్ని సౌకర్యాలతో పేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి ఇచ్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రఫీశాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లో గురువారం ఆయన డబుల్‌బెడ్‌రూమ్ డిగ్నిటీ హౌసింగ్‌కాలనీ ఇళ్ల సముదాయానికి ప్రారంభోత్సవం చేశారు. కొర్రెముల రెవెన్యూ పరిధిలోని వెంకటాపూర్ సర్వేనంబర్ 174లోని ఆరు ఎకరాల ప్రభుత్వభూమిలో జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో రూ.68 కోట్లతో 800 డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించారు. ఈసందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ ఇక్కడ ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు 720 ఇళ్లు కేటాయించగా స్థానిక కోటా కింద 10 శాతం 80 ఇళ్లు స్థానిక పేదలకు ఇవ్వనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తుందని నగరంలో ఇళ్లు లేని నిరుపేదలను గుర్తించగా ప్రభుత్వ స్థలాలు లేకపోవడంతో శివారు మండలాల్లో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల సముదాయాల నిర్మాణం చేపట్టామన్నారు. కార్యక్రమంలో మంత్రి మట్లాడుతుండగా సీపీఎం మండల కార్యదర్శి సబిత, నాగమణి, అలివేల, సునితలు స్థానిక పేదలకు 50 శాతం ఇళ్లు కేటాయించాలని వినతిపత్ర ం అందజేయడానికి వచ్చి నినాదాలు చేయడంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ప్రతి పేదోడి సొంతింటి కళను నిజం చేసి అన్ని సౌకర్యాలతో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి ఇచ్చామని, ఇళ్ల కేటాయింపు విషయంలో సీపీఐ, సీపీఎం నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తూ కార్యక్రమానికి ఆటంకం కల్గించేలా ప్రయత్నించడం సరికాదన్నారు. కార్యక్రమానికి ప్రోటాకాల్ ప్రకారం వస్తున్న ఘట్‌కేసర్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డిని పోచారం ఐటీసీ ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డి అడ్డు కొని మంత్రి కార్యక్రమం సభావేధిక వద్దకు రాకుండా తిరిగి పంపించి వేశారు. తనను ఎంపిపిగా ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనకుండా పోలీసులు అడ్డుకోవడం కేసీఆర్ రాచరిక పాలనకు నిదర్శనమని ఎంపిపి పేర్కొన్నారు. స్థానికులకు 40 శాతం ఇళ్లు కేటాయించాలని సీపీఐ నాయకులు జయచంద్ర, ఈశ్వర్‌లు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేయగా డీసీఎంలో వారిని పీఎస్‌కు తరలించారు. ఈకార్యక్రమంలో ఘట్‌కేసర్ తహశీల్దార్ జి.కృష్ణ, ఎంపిడిఓ జై.అరుణ, సర్పంచ్ నిరుడి గీతా శ్రీనివాస్, ఎంపిటిసి నిరుడి రామారావు, నిర్మాణ స ంస్థ సీఈ సురేశ్‌కుమార్, ఈఈ వెంకట్‌రాంరెడ్డి, డీఈ సిద్దార్థ, ఆర్ఐడిబి డీఈ రవీందర్, ఎంపిఓ నందకిషోర్, ఆర్ఐ అలేఖ్య, జిహెచ్ఎంసీ ఉప్పల్, కప్రా సర్కిల్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

వెంకటాపూర్‌లో లబ్ధిదారుకు డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు కేటాయింపు పత్రం అందజేస్తున్న రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి శ్రీనివాస్‌యాదవ్

మున్సిపల్‌లో ప్రజలకు అన్ని సౌకర్యాల కల్పనకు కృషి: మంత్రి

-మార్కెట్ నిర్మాణానికి రూ.4.50 కోట్లు మంజూరు

ఘట్‌కేసర్ కొండాపూర్‌లో వెజ్‌నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి మల్లారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్

ఘట్‌కేసర్, అక్టోబర్ 5, ప్రభాతవార్త:

పట్టణ ంలో పెరుగుతున్న జనాభా సంఖ్యకు అనుగుణంగా అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు నిధులు కేటాయిస్తున్నా ామని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్ సంస్కృతి కళాశాల వెనుక ప్రభుత్వభూమి సర్వేనంబర్ 229లో గురువారం ఆయన రూ.4.50 కోట్లతో చేపట్టనున్న వెజ్, నాన్ వెజ్ మార్కెట్ సముదాయ భవనాల నిర్మాణాలకు మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మహిళలకు బతుకమ్మ చీరెలను ఆయన ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. పట్టణ ప్రజలకు సౌకర్యార్థం రూ.4.50 కోట్లతో సువిశాలమైన ప్రాంగణంలో సమీకృత కూరగాయలు, పండ్లు, మాంసం విక్రయ శాలల మార్కెట్ నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించిందన్నారు. సంస్కృతి కళాశాల విద్యార్థులు మంత్రికి పూలు చల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ స ంస్థ చైర్మన్ దర్గా దయాకర్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ ఎండి.సాబేర్‌అలీ, వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, ఆర్‌బిఎస్ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు చందుపట్ల వె ంకట్‌రెడ్డి, బొక్క సంగీత, బండారి అంజనేయులు, కొమ్మిడి అనురాధ, నస్రీన్ సుల్తానా, సల్లూరి నాగజ్యోతి, చిల్కూరి హేమలత, బర్ల శశికళ, కడుపొల్ల మల్లేశ్, బేతాల నర్సింగ్‌రావు, కుతాడి రవీందర్, కోఆప్షన్ సభ్యురాలు బొట్టు అరుణ, ఏఈ నరేశ్‌కుమార్, సహకార సంఘం డైరక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, చందుపట్ల ధర్మారెడ్డి, మాజీ ఎంపిటిసీలు మేకల నర్సింగ్‌రావు, చిల్కూరి గోపాల్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు చందుపట్ల అశ్విని, సిబ్బంది పాల్గొన్నారు.

మాల్‌లో ఉచిత వైద్య శిబిరం

వైద్య శిబిరంలో వృద్ధులకు చేతి కర్రలను అందజేస్తున్న సర్పంచ్ కవిత శేఖర్‌గౌడ్

యాచారం, అక్టోబర్ 5 ప్రభాతవార్త

యాచారం మండల పరిధిలోని మాల్ గ్రామంలో సర్పంచ్ కవిత శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో గురువారం కామినేని హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎంతో మంది రోగులకు ఉచిత వైద్య సేవలు అందించి వారికి మందులను పంపిణీ చేశారు. అనంతరం 70 మంది వికలాంగులు, వృద్ధులకు చేతి కర్రలు అందజేశారు. 70 మంది విద్యార్థులకు ఉచిత బస్‌పాస్‌లను ఆర్టీసి డిపో -1 మేనేజర్ శ్రీరాములు ఆధ ్వర్యంలో అందజేశారు. ఈ వైద్య శిబిరానికి సర్వ్ సంస్థ చైర్మన్ అనిల్‌కుమార్‌గౌడ్ సహకారం అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఎంపిటిసి, వార్డు సభ్యులు, గ్రామపంచాయితీ కార్యదర్శి, ఆసుపత్రి సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

సాంకేతిక క్లబ్‌తో విద్యార్థులకు వినూత్న జ్ఞానం

ఘట్‌కేసర్, అక్టోబర్ 5, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్ మండలం అనురాగ్ విశ్వవిద్యాలయంలో డిజిటల్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లబ్ (డిమాక్)ను ప్రారంభోత్సవం చేశారు. ఏయూ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో సెంటర్ ఫర్ రీసెర్చ్ ఇన్ డిజిటల్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ కింద (సిఆర్‌డిఎం) డిమాక్‌ను ఏర్పాటు చేశారు. అడ్రాయిటెక్ ఇంజనీరింగ్ సొల్యూషన్స్ డిజిటనల్ మాన్యుఫ్యాక్చరింగ్ జనరల్ మేనేజర్ వినాయక్ భండార్కర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి డిమాక్‌ను ప్రారంభించారు. భవిష్యత్తుకు మార్గం డిజిటల్ పరివర్తన ప్రయాణం ప్రారంభించండి అనే సందేశాన్ని ఆయన అందించారు. టెక్నికల్ క్లబ్ ద్వారా విద్యార్థులకు వినూత్న జ్ఞానాన్ని అందించడం, డిజిటల్ తయారీ రంగంలో జాతీయ స్థాయి సాంకేతిక వర్క్‌షాప్‌లు, సెమినార్లు, గెస్ట్ లెక్చర్‌లను నిర్వహించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. 125 మంది విద్యార్థులు డిమాక్‌క్లబ్‌లో పేర్లు నమోదు చేసుకున్నారు. ఈసందర్భంగా డీన్లు వి.విజయ్‌కుమార్, కె.శ్రీనివాస్‌చలపతి, సిఆర్‌డిఎం కోఆర్డినేటర్ ఎన్.మధన్‌మోహన్‌రెడ్డిలు పాల్గొని డిజిటల్ తయారీ ప్రాముఖ్యత, భవిష్యత్తు అవకాశాలపై విద్యార్థులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో డిమాక్ క్లబ్ కోఆర్డినేటర్ ఎస్.జుష్‌కుమార్, సహాయ ప్రొఫెసర్ కె.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల ధర్నా

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల దృశ్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 5, ప్రభాతవార్త

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు ధర్నా చేశారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద సమ్మెలో పాల్గొంటూ ధర్నాలో ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు భైఠాయించి శాంతియుతంగ నిరసనలు తెలిపారు. ఈ-పంచాయతీ టెక్నికల్ వింగ్ వారు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. జిల్లాలోని డిపిఎం, మండల పంచాయతీ ఆపరేటర్లు, గ్రామపంచాయతీ ఆపరేటర్లు కలెక్టరేట్ వద్ద సమ్మెలో భాగంగ ధర్నా చేయటం జరిగింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగ ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు,టెక్నికల్ వింగ్ వారు శాంతియుతంగ సమ్మెను నిర్వహిస్తూ నిరసనలు తెలుపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దీనిలో డిపిఎం ఆరీఫ్, డిపిఓ కార్యాలయం ఆపరేటర్ నరేశ్, ఈపంచాయతీ ఆపరేటర్ రాము,నాగరాజు, అభిలాష్‌రెడ్డి, ప్రేమ్, ధశరథ, పారిజాత, అరుణ, అపర్ణ, సునీత, శారద, చందు ప్రియ, శ్రీకాంత్, ఆనంద్‌రెడ్డి, సురేశ్, ప్రవీణ్, నాగరాజు, విజయ్, భరత్, శ్రావన్, సంతోష్, నరేందర్, అనిల్‌కుమార్, తేజస్విని, మౌనిక, రేణుక, మంజుల, గ్రామస్థాయి పంచాయతీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే

సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు.

తాండూరు, అక్టోబరు 5, ప్రభాతవార్త : ఉపాధ్యాయుల చేతిలోనే దేశ భవిత ఆధారపడి ఉందని, విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే అని తాండూరు మండల ఎంపిపి అనితాగౌడ్ అన్నారు. గురువారం తాండూరులోని మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాండూరు మండల ఎంపిపి అనితాగౌడ్, జెడ్పిటిసి గౌడి మంజుల, వైస్ ఎంపీపీ స్వరూపరాణి, మండల విద్యాధికారి వెంకటయ్యగౌడ్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మండలంలోని వివిద పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ.. సమాజంలో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేని అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ, మంచి నడవడికను నేర్పించి ఉన్నతంగా ఎదిగేందకు ఉపాధాయులు ఎంతగానో కృషి చేస్తారని కొనియాడారు. అనంతరం సమాజశ్రేయస్

నలుగురు ట్రాన్స్‌జెండర్ల ఓటు నమోదు

హుస్నాబాద్,అక్టోబరు5,ప్రభాతవార్త : హుస్నాబాద్ నిఇయోజకవర్గం లో ఓటర్ల జాబితతా ప్రకారం 2లక్షల36వేల575ఓటటరర్లుగా హుస్నా బాద్ రెవెన్యూడివిజనల్ అదికారులు ప్రకటించగా అందులో నలుగురు ధర్డ్ జెండర్‌గా తమ ఓట్లలను నమోదు చేసుకున్నట్లు అధికారులు ప్రకటించారు.

బతుకమ్మ చీరలు పంపిణీ

బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న దృశ్యం

హుస్నాబాద్,అక్టోబరు5,ప్రభాతవార్త : తెలంగాణ ప్రాంత జీవనవిధానా న్ని నాటి గోసలను కళ్ళకు కట్టినట్లు చెప్పే బతుకమ్మ పర్వదినం సంద ర్భంగా చీరలను మహిళలకు గురువారం హుస్నాబాద్ మున్సి పల్‌చై ర్‌పర్సన్ ఆకుల రజితవెంకన ్న శివాజీనగర్,గోదాంగడ్డ ప్రాంతంలో బతు కమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి కౌన్సి లర్ బోజు రమాదేవివిందర్,కోఆప్షన్‌సభ్యులు అయిలేని శంక ర్‌రెడ్డి, మహ్మద్ అయూబ్‌పాషా,వార్డు అధికారులు,మెప్మాసిబ్బంది, వార్డుమ హిళలు పాల్గొన్నారు.

ఘనంగా కాక జయంతి వేడుకలు

హుస్నాబాద్‌లో ఘనంగా కాక జయంతి వేడుక దృశ్యం

హుస్నాబాద్,అక్టోబరు5,ప్రభాతవార్త కాంగ్రెస్ పార్టీ కురువృద్ధులు కార్మి కుల ఆశాజ్యోతి పెద్దపల్లి మాజీ పార్లమెంట్‌సభ్యులు,మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలు హుస్నాబాద్ పట్టణంలో కాం గ్రెస్ కార్యకర్తలు ,నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సం దర్భంగా టిపిసిసి సభ్యులు కేడం లింగమూర్తి మాట్లాడుతూ కాక అంటే తిరుగులేని శక్తిగా ఎదిగిన మహానీయుడని కీర్తించారు.తెలంగాణ సాధ నకై ఉవ్వెత్తున ఉద్యమం చెలరేగిన సమయంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీతో చర్చించి ఒప్పించిన కాక తెలంగాణ ఏర్పాటుకు మార్గం సుగమం చేసిన ఘనుడు వెంకటస్వామినేనని మరవలేమ న్నారు. కార్యక్రమంలో కేడం లింగమూర్తితో పాటు పార్టీ అధ్యక్షులు బంక చందు,మాజీ ఎంపిటిసిసభ్యులు మహ్మద్ హసన్,బురుగు కిష్ట స్వామి, మడప యాదవరెడ్డి,పోతుగంటి బాలయ్య,బికె నాయక్, బురుగు సతీష్,రాధక్క,బండెల హరీష్‌బాబు,తిరుపతి,రంజిత్‌కుమార్, సంపరి సంపత్,వేల్పుల సంపత్ పాల్గొన్నారు.

రోగాలు వచ్చి సస్తున్నా వైద్యులు పట్టించుకోరా ?

ఆసుపత్రిని సందర్శించిన వామపక్ష నాయకుల దృశ్యం

హుస్నాబాద్,అక్టోబరు5,ప్రభాతవార్త

వర్షాకాలంలో వాతావరణ పరిస్థితుల దృష్ట్యా తీవ్రమవుతున్న అంట ువ్యాధులు ప్రబలి తీవ్ర జ్వరాలతో బాధపడుతూ ఆసుపత్రికి వస్తున్న రోగులను పట్టించుకునే వైద్యులు కరువయ్యారని అఖిలభారత యు వజన సమాఖ్య అధ్యక్షులు జనగామ రాజ్‌కుమార్,ఎస్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మలు ఆవేదన వ్యక్తం చేశారు. హుస్నా బాద్‌లో ంతపెద్ద ఆసుపత్రిని నెలకొల్పినా వైద్యసేవలందించే వైద్యులు లేకపోవడం మరీ దారుణమని ఆక్షేపించారు.ఈ విషయంపై స్థానిక శాసనసభ్యు లు సతీష్‌కుమార్ ఏమాత్రంపట్టించుకోకపోవడం జరగు తోందని దీంతో ఆసుపత్రి సూపరింటెండెంట్ రమేష్‌రెడ్డి తన ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తూ వైద్యులు విధులకు హాజరు కాకపోయినా ఏమ అనడంలేదని వారు ఆరోపించారు.ఈ విషయంపై ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం పటి ్టంచుకుని పేదరోగులకు వూద్యం అందించేలా సాయం చేయాలని వారు కోరుతున్నారు.కార్యక్రమంలో నాయకులు అయిలేని సంజీఈవరెడ్డి,కాలువల ఎల్లయ్య,గట్టు మల్లేషం తదితర్లు పాల్గొన్నారు.

ఫీజురియింబర్స్‌మెంట్ చెల్లించాలి

-ఏఐఎస్‌బి నాయకులు గడిపె సుజిత్‌కుమార్

ర్యాలీ నిర్వహిస్తున్న ఏఐఎస్‌బి విద్యార్థిసంఘం

హుస్నాబాద్‌టౌన్,అక్టోబరు5,ప్రభాతవార్త విద్యార్థులను దోచకుతిం టున్న కార్పోరేట్ విద్యాసంస్థలను రాష్ట్రంలో పూర్తిగా నిర్మూలిస్తూ కళాశాలల్లో విద్యను అభ్యసిస్తున్న వారికి తక్షణమే సా ్కలర్‌షిప్‌లతో పాటు ఫీరియంబర్స్‌మెంట్‌ను చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఏఐఎస్‌బి సంఘం నాయకులు గడిపె సుజిత్‌కుమార్ ఆధ్వర్యంలో పట్ట ణంలో ర్యాలీ నిర్వహించి తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమం అంబేద్కర్ చౌరస్తా మీదుగా తహసీల్ కార్యాలయం వరకు కొనసాగింది.సమస్యకు పరిష్కారం చూపని పక్షంలో శాసనసభ్యుని క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో మాదరబోయిన అజయ్,దుర్శుట్ల శివకుమార్,నార్లపురం రంజిత్,గూళ్ళ స ్రిజన్,కుంచం గణేష్,సుంకరి సందీప్‌ఎరవెళ్ళి చందు,మలం రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

జహీరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త: ఈ నెల 7న రాష్ట్ర ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్‌రావు నియోజకవర్గంలో పర్యటించనున్న సందర్భాన్ని పురస్కరించుకుని పట్టణంలోని బాగారెడ్డి స్టేడియంలో నిర్వహించే బహిరంగ సభ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ గురువారం పరిశీలించారు. ఆయా శాఖల అధికారులు మంత్రి పర్యటన విజయవంతంగా ప్రశాంతంగా ముగిసేలా ఎవరికి వారు తమ వంతు విధులు నిర్వహించాలని అధికారులను కలెక్టర్ సూచించారు. అదనపు కలెక్టర్ బి చంద్రశేఖర్, ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ వై నరోత్తం, మాజీ బేవరేజ్ కార్పోరేషన్ చైర్మన్, నియోజకవర్గ బిఆర్ఎస్ సమన్వయకర్త దేవి ప్రసాద్, తెలంగాణ ఐడిసి చైర్మన్ యండి తన్వీర్, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, ఆర్‌డిఓ వెంకరెడ్డి, మున్సిపల్ కమీషనర్ మల్లారెడ్డి, తహసీల్దార్ ఎస్ రవీందర్, డిఎస్పి వి రఘు, అధికారులు, బిఆర్ఎన నాయకులు పాల్గొన్నారు.

సోలిపేట సుజాత ఓటమికి కారణం కొత్త ప్రభాకర్‌రెడ్డియే

- దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

రాయపోల్,అక్టోబర్5 ప్రభాతవార్త గతంలో జరిగిన దుబ్బాక ఉప ఎన్నికల్లో సోలిపేట సుతాత ఓటమికి కారణం మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డే అని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. గురువారం రాయపోల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.అంతకుముందు ర్యాలీగా వెళ్లి అంబేద్కర్,చాకలి ఐలమ్మ,మహత్మగాంధీ,తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఆనంతరం వారు మాట్లాడుతూ..2023 అసెంబ్లీ ఎన్నికల్లో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి దుబ్బాకలో ఎమ్మెల్యే కు పోటి ఉండకూడదనే ఉద్దేశంతో గతంలో జరిగిన ఉప ఎన్నికల్లో సోలిపేట రామలింగారెడ్డి కుటుంబాన్ని ఎంపీకొత్త ప్రభాకర్‌రెడ్డి ఆయన వర్గీయులు సోలిపేట సుజాత ఓటమికి కారణమయ్యారని అన్నారు.2020లో ఉద్యమ కుటుంబం అని సోలిపేట రామలిం గారెడ్డి కుటుంబానికి టికెట్ ఇచ్చారని, ఇప్పుడు ఎందుకు ఆ ఉద్యమ కుటుంబానికి టికెట్ ఎందుకు ఇవ్వలేదో తెలంగాణ ఉద్యమ నాయకులకు బీఆర్ఎస్ నాయకులకు సమాధానం చెప్పాలన్నారు.బీఆర్ఎస్ పార్టీ నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామి చెప్పి 4 సంవత్సరాల 8 నెలలు గడుస్తున్న నేటికి నిరుద్యోగులకు ఒక్క రూపాయి కూడ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.నిరుద్యోగ యువకులు బీఆర్ఎస్ పార్టీ నా యకులను ఎక్కడికక్కడ నిలదీసి అడ్డుకోవాలని అన్నారు.బీఆర్ఎస్ పార్టీ నాయ కులను వచ్చే ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు.రైతులందరికి రుణ మాఫి చేస్తానని చెప్పి 60 శాతం మంది రైతులకు మాత్రమే రుణ మాఫి ఎందుకు చేసారో చెప్పాలని డిమాండ్ చేసారు.బూటకపు హామిలతో మళ్లీ మేనిఫెస్టో తయారు చేసి మూడవసారి ప్రజలను మోసం చేయడానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు సిద్ధమ య్యారని అన్నారు.ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగా సాధించుకున్న తెలంగా ణ రాష్ట్రంలో బూటకపు హామిలు ఇచ్చి ప్రజలను నట్టేట ముంచిన ప్రభుత్వం బీఆర్ ఎస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం నాయకులు, కార్య కర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తప్పేట సుధాకర్,మండల ఉపాధ్యక్షులు దయాకర్‌రెడ్డి, కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య,మండలఅధికార ప్రతినిధి చుంచనకోట క్రిష్ణాగౌడ్, సీనియర్ నాయకులు కిష్టారెడ్డి, భూపాతిరావు,రాజిరెడ్డి, దుర్గాప్రసాద్, దయాకర్, లక్ష్మారెడ్డి, రాజేందర్, యాదవరెడ్డి, స్వామి, లాలు, పడాల రాములు, వెంకట్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, కరుణా కర్, తిరుప తిరెడ్డి, యాదగిరి,మల్లేశం,శ్రీనివాస్, కిరణ్,జానీ, కృష్ణా,నర్సింలు, బాబు, ఇస్మాయిలు, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

రాయపోల్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు న్యాయం

బెజ్జెంకి, అక్టోబర్ 5, ప్రభాతవార్త : రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఎఐసీసీ కార్యదర్శి,కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి క్రిస్టోఫర్ తిలక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సత్యార్జున ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి అధ ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాల పాలనలో జరుగుతున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలన్నారు. కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫమవుతున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అన్ని వర్గాల సంక్షేమానికి అరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందన్నా రు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుం దన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, పార్టీ నాయకులు ఒగ్గ దామోదర్, శానగొండ శ్రావణ్, మాంకాల ప్రవీణ్, దోనే వెంకటేశ్వరరావు, చెప్యాల శ్రీనివాస్, మానాల రవి, అయా గ్రామాశాఖ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక ఎమ్మెల్యేతో పాటు బిజెపి గుండాలను అరెస్టు చేయాలి

సీపీ కార్యాలయంలో సీపీకి ఫిర్యాదు అందిస్తున్న దృశ్యం

సిద్దిపేట రూరల్, అక్టోబర్ 5, ప్రభాతవార్త : సిద్దిపేట రైల్వే స్టేషన్‌లో రైలు ప్రారం భోత్సవం సందర్భంగా జరిగిన ఘటనపై బిఆర్ఎస్‌వి జిల్లా అధ్యక్షులు మెరుగు మహేష్, మున్సిపల్ కౌన్సిలర్లు నాయిని చంద్రం, పార్టీ నాయకులు సాకి ఆనంద్, జువ్వన్న కనకరాజులు గురువారం సీపీ కార్యాలయంలో సీపీ శ్వేతకు, టూ టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్‌వి జిల్లా అధ్యక్షులు మెరుగు మహేష్ మాట్లాడుతూ దశాబ్దాల రైలు కల నెరవేరడంతో సిద్దిపేట ప్రాంత యువకులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు పెద్దయెత్తున పాల్గొని సంబరాలు చేసుకుం టుండగా దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు బిజెపికి గుండాలతో వచ్చి విధ్వంసం సృష్టించి అరాచకానికి అజ్యం పోశారని తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు గుండాలుగా వ్యవహరించిన బిజెపి శ్రేణులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రైల్వే లైన్‌కు రాష్ట్ర ప్రభుత్వం నుంచి 3.30 కోట్లు నిర్మాణ వ్యయంగా ఇవ్వడంతో పాటు భూసేక రణకు రూ.310 కోట్లు వెచ్చించిందన్నారు. రైల్వే లైన్ నిర్మాణానికి ఎంతో శ్రమించిన సిఎం కెసిఆర్, మం త్రి హరీష్‌రావు, ఎంపి ప్రభాకర్‌రెడ్డిల పోటోలు ప్లెక్సీలో ఎం దుకు పెట్టలేదన్నారు. రైల్వే అధికారులతో మాట్లాడుతుండగా అక్కడే ఉన్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు అధ్వర్యంలో బిజెపి నాయకులు వీధి రౌడిల్లా వ్యవహరిస్తూ అక్కడే ఉన్న బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులపై కుర్చీలు విసరడంతో పాటు దాడికి దిగి విధ్వంసం సృష్టించారని వివరించారు. దుబ్బాక ఎమ్మెల్యేతో పాటు బిజెపి శ్రేణులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బిఆర్ఎస్‌వి నాయకులు బండి శ్రీకాంత్, గుడిమల్ల రాజలింగం, రమేష్, మహేష్, వాటు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య పోరాటం సాక్షిగా డివిజన్ కోసం పోరాడుదాం

దీక్షలో కూర్చున్న కురుమ, గొల్ల కులస్థులు

చేర్యాల, అక్టోబర్ 5, ప్రభాతవార్త : దొడ్డి కొమురయ్య పోరాటం సాక్షిగా చేర్యాల రెవెన్యూ డివిజన్ కోసం పోరాడుతామని కురుమ సంఘం చేర్యాల మండలాధ్యక్షుడు శేవల్ల రాజయ్య తెలిపారు. చేర్యాల డివిజన్ సాధనకై చేస్తున్న దీక్షలు గురువారం 25వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో నాలుగు మండలాల కురుమ, గొల్ల కుల స్థులు కూర్చున్నారు. వారికి జేఏసి చైర్మన్ డాక్టర్ రామగళ్ళ పరమేశ్వర్, కో-చైర్మన్ పూర్మ ఆగంరెడ్డిలు కండువాలు కప్పి దీక్షలను ప్రారంభించారు. ఈ దీక్షలో చేర్యాల కౌన్సిలర్ లింగం,సంఘం నాయకులు అందె అశోక్, ఆలేటి యాదగిరి, బియ్య రమేష్, చేట్కుకూరి కమలాకర్, జెల్ల శ్రీనివాస్, ఈరి భూమయ్య, జంగిలి యాద గిరి, సూర్న శ్రీకాంత్, కొల్పుల యాదగిరి, బండారి సిద్దయ్య, ఎగుర్ల ఎల్లయ్య, బం దారి శ్రీశైలం, బియ్య సిద్ధులు, కొల్పుల నర్సయ్య, కర్రె రాములు, బైతి మల్లయ్య, ఒగ్గ రవికుమార్, బియ్య బాబు, నంగి కనకయ్య, అల్లం రాజు, తొర్రి రాజు, బొల్ల బోయిన రాజు, బైతి ఎల్లం, చౌదరి అశోక్ తదితరులు కూర్చోగా చేర్యాల మండలం వీరన్నపేట గ్రామ సర్పంచ్ కొండపాక బిక్షపతి ముదిరాజ్ సంఘీభావం తెలిపారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ఎస్ఐ చర్యలు

ఝరాసంగం, అక్టోబరు 5, ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదాల నివారణకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్ఐ రాజేందర్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన ఝరాసంగం నుంచి జహీరాబాద్‌కు వెళ్లే దారిలో మండలంలోని కుప్పానగర్ మూల మలుపు వద్ద రోడ్డు పక్కనే ఉన్న పిచ్చి మొక్కలను యంత్రం సహకారంతో తొలగింప చేశారు. మూల మలుపు వద్ద రోడ్డు పక్కలో పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి ఉండటంతో ఎదురుగా వస్తే వాహనాలను గుర్తించలేక పోతుండటంతో రోడ్డు ప్రమాదాలు చోట చేసుకుంటున్నట్లు తెలుసుకుని పిచ్చిమొక్కల తొలగింపుకు పూనుకున్నామన్నారు. వాహన చోదకులు నిదానం తమ వాహనాలను తోలాలని, విధిగా హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాన్ని నడపాలని ఎస్ఐ రాజేందర్‌రెడ్డి వాహనాల చోదకులకు వివరించారు.

దామరకుంటలో మహిళలను సన్మానిస్తున్న నేతలు

బతుకమ్మ చీరల పంపిణీ ఎఫ్‌డిసి చైర్మన్

మర్కుక్, అక్టోబర్ 5 (ప్రభాతవార్త): ఆడపడుచుల ఔన్నత్యానికి బతుకమ్మ పండుగ ప్రతీక అని, అన్ని వర్గాల మహిళలకు బతుకమ్మ పండుగ కానుకగా బిఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తుందని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డిలు అన్నారు. గురువారం మం డల పరిధిలోని పాములపర్తి, దామరకుంటతో పాటు పలు గ్రామాల్లో మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు.సర్పంచ్ భాస్కర్, రైతుబంధు మండల కో-ఆర్డినేటర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ బాల్‌రాజు, ఎంపిటిసిలు నరేందర్, చైతన్యశం కర్‌రెడ్డి, సర్పం చ్‌లు భాస్కర్, నర్సింలు, గడ్డం ప్రసాద్, నాగరాజు, లక్ష్మి రాములు గౌడ్, మాధవి రాజిరెడ్డి, గాయత్రి బాల్‌నర్సయ్య, మంజుల శ్రీరాములు, మంజుల నర్సింలు, ఏఎంసి డైరెక్టర్ రాందాస్‌గౌడ్, ఆత్మ డైరెక్టర్ సంతోషిరెడ్డి, సీనియర్ నాయకులు పిట్ల సత్యనారాయణ, ఏపిఎం కిరణ్‌కుమార్, కో-ఆప్షన్ సభ్యులు సాహెర నరేష్, ఉపసర్పంచ్ ఆంజనేయులు, బిఆర్ఎస్ నాయకులు తుమ్మల కనకయ్య, పాములపర్తి కరుణాకర్, రాంరెడ్డి, నాగిరెడ్డి, మహేష్, ఎంపిడిఒ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీపల్లాను కలిసిన మాజీ ఎమ్మెల్యే లింగయ్య

చేర్యాల, అక్టోబర్ 5, ప్రభాతవార్త : చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ గురువారం ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో చేర్యాల మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కాటం లిం గయ్య మర్యాదపూర్వకంగా కలిసి వినతిప త్రం అందించారు. చేర్యాల గత పూర్వ వైభవ పరిస్థితులు నేడు ప్రజలు ఎదుర్కొం టున్న ఇబ్బందులను వివరించారు. ఈ విషయంపై పల్లా రాజేశ్వర్‌రెడ్డి సాను కూలంగా స్పందించి త్వరలోనే రెవెన్యూ డివిజన్ కల సాకారం కాబోతుందని హామి ఇచ్చినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

ఎమ్మెల్సీ పల్లాకు వినతి పత్రం అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే లింగయ్య

అడపడుచుల రుణం తీర్చుకునేందుకే బతుకమ్మ చీరలు

జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

చేర్యాల, అక్టోబర్ 5, ప్రభాతవార్త : ఆడపడుచుల రుణం తీర్చుకునేందకే బీఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల పంపిణి చేస్తోందని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యా దగిరిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక పట్టణంతో పాటు చేర్యాల, మద్దూరు, కొము రవెళ్ళి, దూళ్మిట్ట మండలాల ప్రజాప్రతినిధుల, అధికారులతో కలిసి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణి చేశారు. ఈ సందర ్భంగా ము త్తిరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రకు అమ్ముడు పోయిన రేవంత ్‌రెడ్డి ప్రజలకు కళ్ళబొళ్ళి మాటలు చెప్పి అధికారంలోకి రావాలని చూస్తున్నాడని అన్నారు.94వేల కోట్ల రూపా యలు రాష్ట్రానికి రావలసి ఉన్నా నేటి వరకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేయలేద న్నారు. కాంగ్రెస్, బీజేపిలను ప్రజలు నమ్మరని తెలంగాణాలో నాటి, నేటి అభివృద్ధిని అందరు గమనిస్తున్నారన్నారు. దేశానికే అన్నం పెట్టె స్థాయికి తెలంగాణ ఎదిగిందని మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి కేటిఆర్ సీఎం, కేసిఆర్ ప్రధానమంత్రి అవ్వడం ఖాయమని ధీమ వ్యక్తం చేశారు. అనంతరం లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి, షాధిముబారక్, సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. అంతకు ముందు మండలంలోని ఆకునూరు గ్రామంలో సిసిరోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఎంపిపి ఉల్లంపల్లి కర్ణాకర్, మద్దూరు ఎంపిపి బద్దిపడగ కృష్టారెడ్డి, కొమురవెళ్ళి ఎంపిపి తలారి కీర్తన, వ్యవసాయ మార్కెట్‌యార్డ్ చైర్మన్ సుంకరి మల్లేశం,వైస్ చైర్మన్ పూర్మ వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపిపి నవీన్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మరా జీవ్‌రెడ్డి, కౌన్సిలర్లు ఆడెపు నరేందర్, పచ్చిమడ్ల సతీష్, బీఆర్ఎస్ పార్టీ మండలా ధ్యక్షుడు మల్లేశం,చేర్యాల మున్సిపల్ కమీషనర్ రాజేంద్రకుమార్ పాల్గొన్నారు.

బిజెపిలో భారీగా చేరికలు

నర్సాపూర్, అక్టోబర్ 5.ప్రభాతవార్త: నర్సాపూర్ మండల పరిదిలోని అచ్చంపేట గ్రామంలో గురువారం బిజెపి నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ అధ్వర్యంలో ఇతర పార్టీలకు చెందిన అచ్చంపేట గ్రామస్తులు సుమారు 40 మంది నాయకులు కార్యకర్తలు బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీలో చేరిన వారిని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగాయిపల్లి గోపి,బిజెపి నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ బిజెపి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు, ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగాయిపల్లి గోపి,బిజెపి నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ తో పాటు బిజెపి రాష్ట్ర నాయ కులు రఘువీరారెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సురేశ్,బిజెపి ఓబిసి జిల్లా అధ్య క్షులు పాపగారి రమేశ్‌గౌడ్,ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు గుండం శంకర్,ఓబిసి అసెంబ్లీ కన్వీనర్ ఎల్లం, నర్సాపూర్ మండల ప్రధాన కార్యదర్శి నాగేశ్‌గౌడ్,నాయకుల నాగేశ్, సత్యనారాయణ, సురేశ్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధరావత్ తిరుపతినాయక్‌కు అభినందనల వెల్లువ

ధరావత్ తిరుపతినాయక్‌ను అభినందిస్తున్న దృశ్యం

హుస్నాబాద్,అక్టోబరు5,ప్రభాతవార్త : హుస్నాబాద్ పట్టణానికి చెం దిన వృత్తివిద్యా కళాశాల అయిన అపోలో ఒకేషనల్ జూని యర్ కళా శాల తన పూర్వ విద్యార్థులు ఉపాధిబాటలో విజయంగా తిరిగివచ్చేలా నిష్ణాతులను చేయడంలో నూరశాతం విజయవంతులైనట్లు రూఢీ అవుతోంది. ఇందుకు నిదర్శనంగా హుస్నాబాద్ ప్రాంతంలోని అక్కన్నపేట మండలం పంతుల్‌తండ గ్రామానికి చెందిన ధరావత్ తిరుపతినాయక్ ఇటీవల తెలంగాణ ప్రభుత్ వం నిర్వహించిన విద్యు త్‌శాఖ కొలువుల్లో లైన్‌మెన్ ఉద్యోగం జాబితాలలో జయకేతనం ఎగురవేసారు.ఈ సందర్భంగా తమ కళాశాలలో విద్యనభ్యసించి ప్రయోజకుడైన తిరుపతిని కళాశాల యాజమాన్యం ప్రిన్సిపాల్ వే ముల గణేష్,డైరెక్టర్ వేముల అంజయ్యలు ఉపాధిబాటలో విజయం దక్కిన తిరుపతిని అభినందిస్తూ పూలగుత్తిని అందించారు.ఈ సంద ర్భంగా కళాశాల పూర్వవిద్యార్థులు వి.యాలబాటలో పయనంచిన వారి గురించి మననం చేసుకుంటూ పశువైద్యంలో నైపుణ్యం కలిగి ఆ శాఖలో పశువైద్యులుగానూ ఆరుగురు విద్యుత్‌శాఖలో జూనయ ర్‌లైన్‌మెన్‌లుగానూ ఇరువురు ఉద్యోగం సాధించి ఉపాధిబాటలో విజ యం దక్కేలా తీర్చిదిద్దిన అపోలలో కళాశాల యాజమాన్యానికి కృ తజ్ఞతలు అందచేస్తూ సంబరాలు జరుపుకున్నారు. కళాశాల ఉపన్యా సబ ృందం అల్లి మమత,లింగాల ప్రవీణ్,వడిచర్ల రాజేంద్రప్రసాద్, కాశబోయిన సుజాత,అధ్యాపకేతర బృందంలో గుగులోతు శేఖర్, పెట్టుగడి అరుణ పాల్గొన్నారు.

ఆపదలో ఆదుకున్న మిత్రబృందం

20వేల రూపాయలు అందజేత

ఆర్థిక సాయం అందజేస్తున్న మిత్రబృందం

హుస్నాబాద్,అక్టోబరు5,ప్రభాతవార హుస్నాబాద్ పట్టణంలోన ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో చదువుకున్న 2002నాటి మిత్రబ ృందంలోని తమ మిత్రులకు ఈ బ్యాచ్ స్నేహితులు కలిసి వారికి స్నేహహస్తంతో పాటు ఆర్థికంగా ఆదుకుని చేయూతగా నిలి చారు. ఈ సందర్భంగా తమ చిన్ననాటి స్నేహితుడయిన వినయ్ (ట్రాన్స్‌జెండర్ అయిన నవనీత)కు ఇటీవల అకాల మరణం చెందడం తో వారి కుటుంబానికి 20వేల రూపాయల ఆర్థిక సాయాన్నిందించి మరో స్నేమితుడైన ఉమ్మడి కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మం డలం కొండా

సదాశివపేట గాంధీ చౌక్ వద్ద దేవి నవరాత్రి ఉత్సవాల మండప నిర్మాణానికి భూమి పూజ

మండప నిర్మాణానికి భూమి పూజ

సదాశివపే, అక్టోరు 5, ప్రభాతవార్త: సదాశివపేట పట్టణంలోని గాంధీ చౌక్ దద్ద జై భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల కోసం ఏర్పాటు చేయనున్న మండప నిర్మాణానికి గురువారం బిఆర్ఎస్ యువ నాయకులు చింత సాయినాథ్ భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించి పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జై భవాని యూత్ గౌరవ అధ్యక్షులు ఆకుల శివకుమార్ మాట్లాడుతూ గత 22 సంంత్సరాలుగా దేవి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నామని, కార్యక్రమంలో భాగంగా ప్రతి నిత్య ఉదయం, సాయంత్రం అభిషేకం, కుంకుమార్చన పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి నవరాత్రు ముగిసాక అమ్మవారి విగ్రహాన్ని నిమర్జనం కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. నిర్మాణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చింత సాయినాథ్ కార్యక్రమాల నిర్వాహణకు సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. సాయినాథ్‌ను అసోసియేషన్ బాధ్యులు ఘనంగా సన్మానించారు. జై భవాని యూత్ బాధ్యులు కళ్లెం సంతమేశ్వర్‌రెడ్డి, శంకర్ గౌడ్ మఠం రాచన్న స్వామి, కటికం కిరణ్ కుమార్, అశోక్ చారి, మునిపల్లి నాగు, అనిల్ గౌడ్, దయానంద్, సుధాకర్, పరమేశ్వరర్ రత్నాకర్ రెడ్డి,సుదర్వన్‌రెడ్డి, బత్తుల అనిల్, బుగ్గారపు శ్రీనివాస్ గుప్తా, చింటూ స్వామి, ఆలయ పురోహితులు సర్వోత్తమ శర్మ, పట్టణ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మహాపాద యాత్ర గోడ పత్రిక ఆవిష్కరణ

మాదిగల విశ్వరూప మహాపాదయాత్ర గడ పత్రికను ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

జహీరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త: ఈ నెల 7న ఉమ్మడి మహాబూబ్ నగర్ జిల్లా ఆలంపూర్ నుంచి మాదిగ జాతి భవిష్యత్తు కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ చేపట్టబోయే మాదిగల విశ్వరూప మహాపాదయాత్ర గోడ పత్రికను గురువారం పట్టణంలోని పస్తాపూర్ సమీపంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రాం విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ అబ్రహం మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లును శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. ఆలంపూర్‌లో ప్రారంభమయ్యే పాదయాత్ర నవంబర్‌లో హైద్రాబాద్‌లో లక్షలాది మంది మాదిగలతో విశ్వరూప మమాసభను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ మాదిగలకు చేసిన హామిని నిలబెట్టుకోవాలని అబ్రహం డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శులు ఉల్లాస్, అలిగే రాజు, ఎమ్మెస్సీ జహీరాబాద్ కన్వీనర్ జైరాజ్, పద్మారావు, మైఖేల్, సుకుమార్, పౌలు, అగస్టీన్, రజినీ, విజయ్, సుందర్‌రాజ్, సురేష్, మోహన్, యోసేపు, కిట్టు, బబ్లు, శ్యామ్ సుందర్, పెంటప్ప, ఆనంద్, లాజర్, రాజు, మనోజ్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఉజ్వల గ్యాస్ కనెక్షన్ సబ్సిడీ హర్షణీయం

బిజెపి రాష్ట్ర నేత పులిమామిడి రాజు

సదాశివపేట, అక్టోబరు 5, ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నేత పులిమామిడి రాజు కార్యాలయంలో గురువారం చాయ్‌పే చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నేత, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు, పిఎం ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పులిమామిడి రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉజ్వల గ్యాస్ కనెక్షన్‌లపై 3వందల రూపాయల సబ్సిడీ ప్రకటించడం హర్షణీయమన్నారు. కేంద్రం ప్రకటించిన సబ్సీడీతో పేద కుటుంబాలు ప్రయోజనం పొందగలుగుతారన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు శ్రీనివాస్, పిట్టల రమేష్, పవన్, ప్రభాకర్, సోము, పిఎంఆర్ యువసేన సభ్యులు బస్వరాజ్, అనిల్, నందు, భువన్ తదితరులు పాల్గొన్నారు.

పుసుపు బోర్డు ఏర్పాటు హర్షణీయం

విలేఖరులతో మాట్లాడుతున్న తెలంగాణ మంజీర రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు

సదాశివపేట, అక్టోబరు 5, ప్రభాతవార్త: తెలంగాణలో పసుపు బోర్డు ఏర్పాటు చేయడం హర్షణీయమని, బోర్డును ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ మంజీర రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల పృథ్వీరాజ్ కృతజ్ఞతలు తెలిపారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రైతు సంఘం బాధ్యులు,రైతులతో కలిసి పృథ్వీరాజ్ మాట్లాడుతూ 2019 పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నరేంద్ర మోది తెలంగాణలో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని హామి చేశారని గుర్తు చేశారు. పసుపుబోర్డు ఏర్పాటుతో రైతులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. బోర్డు ఏర్పాటుతో రైతులకు మద్దతు ధర దక్కుతుందని, విదేశాలకు సులువుగా ఎగుమతి చేసుకునే అవకాశం కల్గుతుందన్నారు. రైతు సంఘం బాధ్యులు, రైతులు పి వెంకట్‌రావు, పి బస్వరాజ్, టి శశిధర్, పి రామ్‌రెడ్డి, జలీల్, నర్సింగ్ పంతులు, శివానంద్, రాములు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆనందోత్సహాలతో బతుకమ్మ పండగ జరుపుకోవాలి

మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్

రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబర్ 5, ప్రభాతవార్త ఃి రాబోయే బతుకమ్మ పండుగను మహిళలంతా ఆనందోత్సహాలతో జరుపుకోవాలని రామాయంపేట మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో పట్టణంలోని 12 వార్డులకు సంబంధించిన బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఉన్న 18 సంవత్సరాలు నిండిన ప్రతి రేషన్‌కార్డులో పేరు ఉన్న వారికి చీరల పంపిణీ చేస్తామని అన్నారు. ఇందుకు రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డులకు గాను 5600 చీరలు కార్యాలయానికి వచ్చాయని, సంబంధిత వార్డులలో సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మున్సిపల్ వైస్ చైర్మెన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, మున్సిపల్ కమీషనర్ ఉమాదేవి, మేనేజర్ శ్రీనివాస్, కౌన్సిలర్‌లు బొర్ర అనిల్‌కుమార్, సుందర్‌సింగ్, గజవాడ నాగరాజు, చంద్రపు శోభ కొండల్‌రెడ్డి, దేమె యాదగిరి, మల్యాల కవితా కిషన్, దేవుని జయ రాజు, చింతల రాధాభవాని యాదగిరి, చిలుక గంగాధర్, సరాఫ్ సౌభాగ్య శ్యామ్, కో ఆప్షన్ సభ్యులు పాతూరి ప్రభావతి కిరణ్, వార్డు ఆఫీసర్లు, లావణ్య, రజిత, వసంత పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుంది

జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ

చిన్నకోడూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. గురువారం ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి కూర మాణిక్యరెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె పాల్గొని మాట్లాడారు. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే సిఎం కెసిఆర్ ధ్యేయమన్నారు. ప్రాజెక్టులతో నిర్మాణంతో ఈ ప్రాంతమంతా సస్యశ్యామలంగా మారుతుందన్నారు. రంగనాయకసాగర్ రిజర్వాయర్ ప్రాజెక్టు పార్కు నిర్మాణం కోసం రూ. 125 కోట్లు కేటాయించడం పట్ల అమె సంతోషం వ్యక్తం చేశారు. సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావుల నాయకత్వంలో సిద్దిపేట ప్రాంతంతో పాటు జిల్లాను అన్ని రంగాలలో దశల వారీగా అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందన్నారు. మంత్రి హరీష్‌రావు కృషితో మహిళలకు స్వయం ఉపాధి పొందేందుకు ఉచితంగా కుట్టు శిక్షణ ఇప్పించి కుట్టు మిషన్లు అందించడం జరగుతుందన్నారు. గ్రామాల్లో సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తేవాలన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందించే బతుకమ్మ చీరలను మహిళలకు అందించారు. ప్రజాప్రతిని ధులు, అధికారులు పరకాల మల్లేశంగౌడ్, నముండ్ల రామచంద్రం, సదానందం గౌడ్, కామని ఉమేష్‌చంద్ర, గాజుల బాబు, అవుదుర్తి మహేందర్, కాలువ ఎల్లయ్య, కాసర్ల దుర్గారెడ్డి, జేరిపోతుల శ్రీనివాస్,, శ్రీనివాస్, మైపాల్ పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ

మండలంలో బతుకమ్మ చీరల పంపిణీ షురూ

న్యాల్‌కల్, అక్టోబరు 5, ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణి చేశారు. గ్రామాల్లోని పంచాయితీ కార్యాలయాల్లో గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో మహిళలకు చీరలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన న్యాల్‌కల్, మండలంలోని హద్నూర్, గంగ్వార్, న్యామతాబాద్ తదితర గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు మహిళలకు చీరలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాతంశెట్టి రాజ్‌కుమార్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ వచ్చాకే బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి పండగను ప్రజలు ఘనంగా జరుపుకునేలా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తగు చర్యలు తీసుకున్నారన్నారు. దసరా పర్వదినాల్లో మహిళలు ఘనంగా జరుపుకునే బతుకమ్మ పండగను పేదలు సైతం నూతన వస్త్రాలు ధరించి బతుకమ్మ పండగను జరుపుకునేందుకు ప్రతి పేద మహిళకు తోబుట్టువుగా చీరను అందించిన ఘతన కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. న్యాల్‌కల్ కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షురాలు అంజమ్మ, ఎంపిడిఓ వెంకటరెడ్డి, డిఎల్‌పిలో రాఘవరావు, బిఆర్ఎస్ నాయకులు బోడ భాస్కర్, హద్నూర్ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాతంశెట్టి వీరమణి, ఉప సర్పంచ్, మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు షబ్బీర్ ఖాన్, వార్డు సభ్యులు చాకిలి ఆశప్ప, సంగారెడ్డి, ఎంపిటిసి సభ్యులు సలీం, బిఆర్ఎస్ నాయకులు మాతంశెట్టి రాజ్‌కుమార్, మంగలి మహేశ్, రవి, గంగ్వార్‌లో సర్పంచ్ బెర్ల జయశ్రీ నిరంజన్‌రెడ్డి, న్యామతాబాద్ సర్పంచ్ సరిత దేవాదాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి..ఆత్మీయుడిగా సేవలందిస్తా

మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్

న్యాల్‌కల్, అక్టోబరు 5, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్య మని మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య సమన్వయకర్త డాక్టర్ ఏ చంద్రశేఖర్ అన్నారు. వస్తున్నా మీ కోసం కార్యక్రమంలో భగంగా నాలుగవ రోజైన గురువారం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌తో పాటు మండలంలోని అత్మూర్, చినిగేపల్లి, ఇబ్రహింపూర్, హుమ్నాపూర్, డప్పూర్ గ్రామాల్లో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో చంద్రశేఖర్ మాట్లాడుతూ 9 సంవత్సరాల పాలనలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పేదవాడికి రేషన్ కార్డులు మంజూరు చేయలేదని దూసించారు. డబుల్ బెడ్ రూంలు అర్హులైన పేదవారందరికి ఇస్తానన్న కేసిఆర్ మండలంలో ఎంత మందికి ఇండ్లు ఇచ్చారని ప్రశ్నించారు. 9 సంవత్సరాలు గడిచినా ఒక్కరికి ఇల్లు ఇవ్వలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 హామీలను వెనువెంటనే అమలు చేస్తామని, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి కాముకుడిగా సేవలందిస్తానన్నారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, సమన్వ యకర్త కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ సిద్దిలింగ య్యస్వామి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుండంగారి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపిపి అధ్యక్షులు విలాస్‌రెడ్డి, నాయకులు మక్సూద్, శుక్లావర్ధన్‌రెడ్డి, హర్షద్‌రెడ్డి, ఆయా గ్రామాల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఎంపికైన కానిస్టేబుల్‌లకు ఎస్ఐ సన్మానం

నాగల్‌గిద్ద, అక్టోబరు 5, ప్రభాతవార్త: కానిస్టేబుల్‌గా ఎంపికైన అభ్యర్థులను ఎస్ఐ సిద్దిరామలు గురువారం ఘనంగా సన్మానించి అభినందించారు. బుధవారం రాత్రికి తెలంగాణ ప్రభుత్వం పోలీస్ రిక్రూటిమెంట్ ఫలితాలను విడుదల చేయగా పోలీసు స్టేషన్ పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన 4గురు ఉద్యోగాలకు ఎంపిక అయ్యారు. ఎఎస్ఐ అంజిరెడ్డి, సిబ్బంది శ్రీనివాస్, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న మాజీ రాజ్యసభ సభ్యులు

పావన్నపేట, అక్టోబరు 5, ప్రభాతవార్త: మండలంలోని ఏడుపాయల్లో కొలువున్న వనదుర్గా భవాని మాతను గురువారం మాజీ రాజ్యసభ సబ్యులు రాపోలు ఆనంద భాస్కర్ దర్శించుకన్నారు. ఆలయానికి చేరుకున్న ఆనంద భాస్కర్‌ను ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఇఒ మోహన్‌రెడ్డి ఆనంద భాస్కర్‌ను శాలువుతో ఘనంగా సత్కరించారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందచేశారు.

అనారోగ్యంతో డిగ్రీ విద్యార్థి మృతి

పావన్నపేట, అక్టోబరు 5, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఆరెపల్లి గ్రామానికి చెందిన డిగ్రీలో విద్యను అందుకుంటున్న విద్యార్థి మశికరిరాజు (19) బుధవారం రాత్రికి అనారోగ్యంతో మృతి చెందారు. ఓపెన్ డిగ్రీలో మొదటి సంవత్సరంలో విద్యను అర్జిస్తున్న విద్యార్థి రాజు గత కొంత కాలంగా అనారోగ్యంతో అవస్థలు పడుతూ వస్తున్నాడు. నాలుగు రోజుల క్రితం పరిస్థితి విషమించడంతో ఓ ప్రయి వేటు ఆసుపత్రిలో చేర్పించగా మెరుగైన వైద్యం కోసం హైద్రాబాద్‌కు తరలించారు. హైద్రాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స అందుకుంటూ తిరిగిరాని లోకాలకు చేరిపో యాడని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. విద్యార్థి మృతి చెందినట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి రాజు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

బీఆర్ఎస్ పట్టణ ఎస్టీ అధ్యక్షునిగా శ్రీనివాస్ నాయక్

రామాయంపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త ఃి బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ అధ్యక్షుడిగా రామాయంపేట తండాకు చెందిన గుగులోత్ శ్రీనివాస్ నాయక్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పట్టణ అధ్యక్ష బాధ్యతలను అప్పగించినందుకు మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు గజవాడ నాగరాజుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే మండల ఉపాధ్యక్షుడిగా మంగ్య, ప్రధాన కార్యదర్శిగా పెంట్యా, సంయుక్త కార్యదర్శిగా భాస్కర్ సురేష్, కార్యవర్గ సభ్యులుగా రాజశేఖర్, గణేష్, భిక్షపతి, అంబర్‌సింగ్ ఎన్నికయ్యారు.

పీబివిపి ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నర్సాపూర్, అక్టోబర్ 5.ప్రభాతవార్త: ఏబివిపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నర్సాపూర్ శాఖ అధ్వర్యంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను ధ్గదం చేశారు. ఈ సందర్భంగా ఏబివిపి నగర కార్యదర్శి అక్షయ్‌గౌడ్ అధ్వర్యంలో ఏబివి పి కార్యకర్తలు పెద్దసంఖ్యలోపాల్గొని నర్సాపూర్ పట్టణంలోని అంబెడ్కర్ చౌరస్తా వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈసందర్భంగా ఏబివిపి నగర కార్యదర్శి అక్షయ్‌గౌడ్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విదంగా తెలంగాణ రాష్ట్రంలో పేపర్ లీకేజిలతో పరీక్షల రద్దులతో మొదటి స్థానంలో నిలిచిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందని అన్నారు. గ్రూప్ 1 ప్రీలిమ్స్ పరీక్ష రెండవ సారి రద్దు కావడం ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య పూరిత వైఖిరి అని మండి పడ్డారు.ఈ సందర్భంగా ప్రభుత్వం విద్యార్థుల పట నిర్లక్ష్య వైఖిరి చూపిస్తున్నందులకు నిరసనగా ప్రభుత్వ దిష్టి బొమ్మను ధగ్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో నగర కార్యదర్శి అక్షయ్‌గౌడ తో పాటు ఏబివిపి నాయకులు వరుణ్,అనిరుధ్, జ్ఞానేశ్వర్, సాయి, అభి, నివాజ్, సాజిద్, పర్వేష్,అనంద్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలకు శంకుస్థాపన చేస్తున్న మంత్రులు హరీష్‌రావు, సత్యవతి రాథోడ్

మెదక్ ప్రజల ఎన్నో ఏళ్ల చిరకాల వాంఛ నెరవేరింది

-మెడికల్ కళాశాలకు శంకుస్థాపన

-రాష్ట్ర మంత్రులు హరీష్‌రావు, సత్యవతి రాథోడ్

మెదక్ రూరల్/మెదక్ అర్బన్, అక్టోబర్5 ప్రభాతవార్త:

మెదక్ ప్రజల ఎన్నో ఏళ్ల చిరకాల వాంఛ నేడు మెడికల్ కళాశాలకు శంకుస్థాపన చేయడంతో నెరవేరిందని, అలాగే ప్రతిపక్షాల నోర్లు మూతపడ్డాయని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. గురువారం మెదక్ పట్టణ శివారులో రూ.180 కోట్లతో నూతనంగా మంజూరైన మెడికల్ కళాశాల నిర్మాణానికి మంత్రి సత్యవతి రాథోడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ కళాశాలతో పాటు 450 పడకల ఆసుపత్రి కూడా అనుబంధంగా నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ ఆసుపత్రిలో 150 మంది వైద్యులచే వైద్య సేవలు అందుతాయన్నారు. ఇకపై హైదరాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. ఇప్పటికే పేదవారికి మెరుగైన సేవలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్నాయన్నారు. మెదక్‌లో నూటికి ఎనభై ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరుగుతున్నాయన్నారు. అలాగే మెదక్ పట్టణంలో 70 కోట్ల వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనాలు చేశారు. అందులో జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని, సఖి కేంద్రాన్ని, బాల సదనాన్ని ప్రారంభించారు. అప్పట్లో ప్రభుత్వాల వల్ల మెదక్ పట్టణంలో మంచినీళ్లకు అనేక ఇబ్బందులు ఉండేవన్నారు. ఈ రోజు ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా నల్లా నీళ్లు వస్తుందన్నారు. మెదక్, ఘనపూర్, చిన్నశంకరంపేట మండలాల పరిధిలోని పలు గ్రామాలకు కాలువల ద్వారా నీళ్లు రాబోతున్నాయన్నారు.ఇంకా మెదక్ అభివృద్ధి పథంలో నడవాలంటే ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డితోనే సాధ్యమవుతుందన్నారు.ఈ కార్యక్రమాలలో స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆయాచితం శ్రీధర్, జెడ్పీ చైర్ పర్సన్ హేమలత శేఖర్‌గౌడ్, వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, కౌన్సిలర్లు బట్టి లలిత, కిషోర్, ఆర్‌కె. శ్రీనివాస్, మధుసూదన్, జయరాజ్, జిల్లా రైతుబంధు అధ్యక్షులు సోములు, ఆత్మ కమిటీ చైర్మన్ అంజాగౌడ్, ఏడుపాయల చైర్మన్ బాలాగౌడ్, కోఆప్షన్ సభ్యులు ఓమర్, నాయకులు శివరామకృష్ణ, మేడిశెట్టి శంకర్, మేడి మధుసూదన్‌రావు, లింగారావు, హనుమంతరావు, విశ్వం, బాని, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఎరుకల సాధికారత పథకం ప్రారంభం

-ఎస్టీలకు రిజర్వేషన్ 6 నుంచి 10 శాతానికి పెంపు

-రాష్ట్ర మంత్రులు హరీష్‌రావు, సత్యవతి రాథోడ్

మెదక్ రూరల్/మెదక్ అర్బన్, అక్టోబర్5 ప్రభాతవార్త:

సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధే ధ్యేయంగా ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. గురువారం రూ.60 కోట్లతో ఎరుకల సాధికారత పథకాన్ని మెదక్‌లో గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా తరలివచ్చిన ఎరుకల సంగం నేతలతో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అప్పటి నుండి ఇప్పటి వరకు ఎరుకల సామాజిక వర్గం గురించి ఆలోచించిన ప్రభుత్వం ఇప్పటి వరకు ఏదీ లేదన్నారు. గతంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా పెద్ద సామాజిక వర్గానికే పెద్దపీట వేస్తూ ఈ సామాజిక వర్గాన్ని పట్టించుకోలేదన్నారు. గ్రామాలలో గతంలో పారిశుద్ధ్యాన్ని సామాజిక వర్గానికే చెందిన పందుల పెంపకం ద్వారా పరిశుభ్రత అనేది జరుగుతుండేది. ప్రస్తుత పరిస్థితుల్లో పందుల వల్ల మెదడు వాపు వ్యాధి వస్తుందని, పందులను అన్ని పట్టణాల్లో నిషేధించడం జరిగిందన్నారు. అంతకుముందు పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో, పట్టణాల్లో ఎరుకల వారి చేతి వృత్తి అయిన గంపలు, గుమ్మీలు ప్రజల వాడకంలో ఉండేవని, కానీ ఇప్పుడు అవి వాడకంలో లేకపోవడం పందులను పెంచనివ్వకపోవడం వల్ల ఎరుకల సామాజిక వర్గానికి ఆదాయ వనరులు కోల్పోయారని, ఈ విషయాన్ని గమనించిన కేసీఆర్ ఎరుకల సామాజిక వర్గానికి ఎదోవిధంగా ఆదుకోవాలనే ఉద్దేశంతో ఈ బృహత్తర పథకాన్ని కేసీఆర్ ఆధ్వర్యంలో మంత్రి సత్యవతి రాథోడ్ చొరవతో ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ హేమలత శేఖర్‌గౌడ్, ట్రైబల్ వెల్ఫేర్ చైర్మన్ రాంచదర్ నాయక్, ఎండీ క్రిస్టినా, మాజీ ఎమ్మెల్యే ఎరుకల సత్యనారాయణ, రాష్ట్ర ఎరుకల సంఘ చైర్మన్ రాములు, కలెక్టర్ రాజర్షిషా, అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, గురుకులాల కమీషనర్ నికోలస్, ఎరుకల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ హాకీ క్రీడలో సత్తా చాటిన కల్లూరి హర్షిత్

శివ్వంపేట, అక్టోబర్5 ప్రభాతవార్త: శివ్వంపేట మండలం ఏదుల్లాపూర్ గ్రామానికి చెందిన జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, శివ్వంపేట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ తనయుడు కల్లూరి హర్షిత్ నేషనల్ స్థాయిలో చక్కటి ప్రతిభను కనబరిచి శివ్వంపేట మండలానికి గుర్తింపు తేవడమే కాకుండా పలువురు ప్రముఖుల నుండి శభాష్ హర్షిత్ అనిపించుకున్నాడు. ఒడిషా రాష్ట్రంలో జరిగిన నేషనల్ స్థాయి హాకీ జట్టు నుండి తెలంగాణ తరపున పాల్గొని హోరాహోరీగా జరిగిన పోటీలో తమిళనాడుపై విజయం సాధించి విజయకేతనం ఎగురవేశారు. రానున్న కాలంలో జాతీయ స్థాయిలో పాల్గొని అంతర్జాతీయ క్రీడల్లో రాణించేందుకు తీవ్రంగా శ్రమిస్తున్న కల్లూరి హర్షిత్‌ను కేహెచ్ఆర్ ట్రస్టు చైర్మన్ కల్లూరి హనుమంతరావు, ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, ఏదుల్లాపూర్ సర్పంచి కల్లూరి కీర్తన హనుమంతరావు, మండల ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, ప్రజలు హర్షిత్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ

కొల్చారం, అక్టోబర్5 ప్రభాతవార్త:

తెలంగాణ ఆడబిడ్డలు బతుకమ్మ పండుగను సంబరంగా జరుపుకోవాలని సీఎం కేసీఆర్ చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, సర్పంచి పాశం మానస శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు. గురువారం మండల పరిధిలోని సంగాయిపేట గ్రామంలోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, సర్పంచి పాశం మానస శ్రీనివాస్‌రెడ్డిలు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆడపడుచులకు ప్రతి సంవత్సరం బతుకమ్మ చీరలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ద